7th ANNIVERSARY CELEBRATIONS

# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 300 | అమలాపురం | ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ | మంగళవారం 18 జూన్ 2024 | పేజీల : 12 | వెల : 2/-


## ఎలాన్ మస్క్ ఏపీకి వస్తారా?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైఎస్ జగన్ ప్రభుత్వం గత ఐదేళ్లలో పెద్ద ఎత్తున పెట్టుబడులు తెచ్చామని ప్రచారం చేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో గత వైఎస్ జగన్ ప్రభుత్వంపై రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకు రాలేకపోయిందని, ఉన్న కంపెనీలను కూడా వెళ్ల గొట్టిందని, కొత్త కంపెనీలను తీసుకురాలేక పోయిందనే

మిగతా 2లో

## బీజేపీలో కీలక నిర్ణయాలు !




**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రి పగ్గాలు చేపట్టిన తర్వాత బీజేపీలో కీలక నిర్ణయాలు చకచకా జరిగిపోతున్నాయి. తాజాగా వివిధ రాష్ట్రాలకు ఎన్నికల బీజేపీ ఇన్‌ఛార్జ్‌లతో పాటు కో-ఇన్‌చార్జిలను బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ నియమించింది. మహారాష్ట్ర, హర్యానా,

మిగతా 2లో

## సమయం ఆసన్నమైంది !



**చెన్నై :** 'తమిళ ప్రజలు మనతో ఉన్నారు. నాకు నమ్మకం ఉంది. నేను ఇప్పటి వరకు చెబుతున్న సమయం ఆసన్నమయింది. అన్నా డీఎంకె పని అయిపోయిందని అనుకోవద్దు. ప్రతిపక్ష నాయకుడిగా పళనిస్వామి అధికార పక్షాన్ని నిలదీయలేకపోతున్నాడు. ఇక మీద నేనే అధికార పక్షాన్ని ప్రశ్నిస్తాను" అని తమిళనాడు దివంగత

మిగతా 2లో

## పోలవరాన్ని నిట్టనిలువునా ముంచిన జగన్!





**పోలవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవ నాడి అయిన పోలవరం ప్రాజెక్టు అనేక సంక్షోభాలను ఎదుర్కొంది. విషయంలో జగన్ క్షమించరాని తప్పులు చేశాడు అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపి సీఎంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన తొలిసారిగా పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్పిల్ వే, కాఫర్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్ పనుల పురోగతిపై జల వనరుల శాఖ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. "పోలవరం ప్రాజెక్టు కోసం నేను పడిన కష్టాన్ని జగన్ బూడిదలో పోసిన పన్నీరు చేశారు. ఈ ప్రాజెక్టుకు ఎలాంటి ఆటంకాలు రాకూడదనే ఉద్దేశంతో తెలంగాణ లోని ఏడు మండలాలను ఏపీలో విలీనం చేసేలా ఆనాడు కేంద్రాన్ని ఒప్పించాను. ప్రాజెక్టు మొదలు పెట్టిన దగ్గర నుంచి ఎన్నో సంక్షోభాలు ఎదురయ్యాయి. జాతీయ ప్రాజెక్టుగా విభజన చట్టంలో చేర్చడంతో తెదేపా హయాం లోనే 72 శాతం ప్రాజెక్టును పూర్తి చేశాం. 15 లక్షల క్యూసెక్కులు స్పిల్ వే పై డిశ్చార్జ్ అవుతాయి" అని అన్నారు. "రాజకీయాల్లో

మిగతా 2లో

## పేద రాష్ట్రంలో పెద్ద ఆశలు



*ఎవరు ఒప్పుకున్నా లేకపోయినా ఏపీ పేద రాష్ట్రం. భౌగోళికంగా ఏపీ తెలంగాణా కంటే పెద్దది కావచ్చు. కానీ పూర్తిగా వ్యవసాయిక రాష్ట్రంగా ఉంది. సేవా రంగం లేదు, పరిశ్రమలు లేవు, వ్యాపారాల జోరు లేదు, ఏ ఇతర రంగాల నుంచి ఆదాయలు వచ్చే మార్గాలు లేవు. దానికి తోడు విభజన గాయాలు ఉన్నాయి. అలాగే అప్పుల కుప్పగా ఏపీ మారిపోయింది. పది లక్షల కోట్ల పై చిలుకు అప్పులు ఉన్నాయని ఒక అంచనా.*

### బాబుకు పెను సవాల్ !

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఒక విధంగా చెప్పాలంటే ఏపీ ఎన్నడూ లేని విధంగా అనేక రకాలైన సంక్షోభాలను ఎదుర్కొంటోంది. ఈ రాష్ట్రాన్ని ఒడ్డున పడేయగలరు అన్న ఆశతో ఎంతో అనుభవం ఉన్న చంద్రబాబును ఏపీలోని కోట్లాది మంది ప్రజలు అంతా ముక్తకంఠంతో ఎన్నుకున్నారు. ఇంతటి విషమ పరిస్థితుల్లో ఏపీకి బాబు ఒక్కటే ఆశ. ఆయనను చూసుకునే అంతా ధైర్యంగా ఉన్నారు. చంద్రబాబు తన అర్థ శతాబ్దపు రాజకీయ అనుభవంతో ఏపీని దేశంలో అన్ని విధాలుగా ముందుకు పరుగులు తీయిస్తారు అని అంటున్నారు. ఈసారి ఎన్నికల ఫలితాలు చూస్తే ఒక వర్గం కాదు ఒక ప్రాంతం అని కాదు అంతా కలసి అతి భారీ మెజరిటీతో బాబుకు పట్టం

మిగతా 2లో



మీ పద్ధతి మార్చుకోండి! లేకపోతే యూనిఫాం తీసేసి

## వైసీపీ జెండాలు పట్టుకోండి

### పోలీసులకు లేడీ మినిస్టర్ స్వీట్ వార్నింగ్!

**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ పోలీసులకు మహిళా మంత్రి స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. "చేస్తే..సక్రమంగా పనిచేయండి. లేకపోతే వైసీపీ కండువాలు కప్పు కొని ఆపార్టీ సేవలో తరించండి" అని తేల్చి చెప్పారు. ఆమె ఎవరో కాదు.. టీడీపీ నాయకురాలు, రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత. చంద్రబాబు కేబినెట్‌లో తొలి మహిళా హోంశాఖ మంత్రిగా నియమితురాలైన అనిత .. ఇంకా బాధ్యతలు స్వీకరించలేదు. ప్రస్తుతం ఆలయాలను దర్శించుకుంటున్నారు. ఇదే సమయంలో సమీపంలోని పోలీసు స్టేషన్లను కూడా సందర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఆమె విశాఖజిల్లాలో పర్యటించారు. విశాఖలోని

మిగతా 2లో


4వ పేజీలో పి.డి.ఎస్. బియ్యం లారీని పట్టివేత

వంగవీటికి అదిరిపోయే పదవి 2వ పేజీలో

4వ పేజీలో గిద్దలూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం అవినీతి రిజిస్ట్రేషన్ కార్యాలయం

ఇక సూపర్-8 సమరం 8వ పేజీలో


## జనసేన నుంచే డిప్యూటీ స్పీకర్!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** డిప్యూటీ స్పీకర్ పదవి కోసం కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి పేర్లను పవన్ సూచించినట్లు తెలిసింది. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి అధికారంలోకి రావడంలో జనసేన కీలక పాత్ర పోషించింది. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడటంలో పవన్ కల్యాణ్ మోస్ట్ ఇంపార్టెంట్ రోల్ ప్లే చేశారు. అలాగే ఎన్నికల్లో కూటమి విజయం కోసం ఆయన తీవ్రంగా కష్టపడ్డారు. జనసేన పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాల్లోనూ గెలిచింది. దీంతో జనసేన కష్టాన్ని, పవన్ కల్యాణ్ శ్రమను గుర్తించిన సీఎం చంద్రబాబు

మిగతా 2లో

## పెద్ద మాస్టార్‌గా నారా లోకేష్!



**గుంటూరు, విశ్వంవాయిస్ న్యూస్** తెలుగుదేశం కూటమి ప్రభుత్వంలో నారా లోకేష్‌కి ప్రాధాన్యత కలిగిన మంత్రిత్వ శాఖలు లభించాయి. ఆయనకు ఐటీ శాఖ ఇచ్చారు. అది గతంలో చేసినదే. ఇపుడు అదనంగా మానవవనరుల శాఖ ఇచ్చారు. ఏపీలో 2014 నుంచి మానవవనరుల శాఖ కింద ప్రాథమిక ఉన్నత శాఖలను కలిపేసి ఒకే గొడుగు కిందకు చేర్చారు అంటే కేజీ నుంచి పీజీ వరకూ ఒకే మంత్రి గారే చూస్తారు అన్న మాట. టీడీపీ ప్రభుత్వంలో అయిదేళ్ల పాటు గంటా శ్రీనివాసరావు ఈ శాఖను నిర్వహించగా వైసీపీ ప్రభుత్వంలో తొలి మూడేళ్ళూ ఆదిమూలం సురేష్ చివరి

మిగతా 2లో

## నల్లారి మరోసారి జాక్ పాట్ కొట్టినట్లే !?



**చిత్తూరు, విశ్వంవాయిస్ న్యూస్ :** ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన మాజీ ముఖ్యమంత్రి ఉమ్మడి ఏపీ చివరి సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మరోసారి జాక్ పాట్ కొట్టినట్లే అని అంటున్నారు. ఆయన వైఎస్సార్ మరణానంతరం అనూహ్యంగా సీఎం ఎలా అయ్యారో అందరికీ తెలిసిందే. ఆయనకు అపుడు లక్ వేయింతలు ఫేవర్ చేసింది. ఆపోజిట్ లో జగన్ ఉంటే ఆయన్ని ఎదుర్కోవాలని నల్లారికి సీఎం పదవిని కట్టబెట్టారు. ఆయన ఆ విషయంలో ఎంతవరకూ సక్సెస్ అయ్యారో తెలియదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యలో కూలిపోకుండా పూర్తి కాలం పనిచేశారు. ఆ విధంగా ఆయన

మిగతా 2లో

## రుషికొండ ప్యాలెస్.. జగన్ కోసం కాదు !



**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :** విశాఖలోని ప్రముఖ పర్యాటక ప్రాంతం రుషికొండపై వైసీపీ హయాంలో రూ.500 కోట్లకు పైగానే ఖర్చుచేసి నిర్మించిన విలాసవంతపై ప్యాలెస్ రాజకీయంగా వివాదానికి కారణమైంది. ఈ ప్యాలెస్‌ను జగన్ తన కుటుంబం కోసం నిర్మించుకున్నారని.. తన సతీమణి కోసం ప్రత్యేకంగాగదులు నిర్మించారని.. విశాలవం తమైన బాత్రూంలు.. నిర్మించుకున్నారని, దీనికి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని.. అధికార పార్టీ టీడీపీ నాయకులు విమర్శించారు. ఈ ప్యాలెస్‌కు సంబంధించి వీడియోలు, ఫొటోలను కూడా.. మీడియాకు విడుదల చేసి న విషయం తెలిసిందే. దీంతో రుషికొండ

మిగతా 2లో

# ఎడిటర్ వాయిస్

## చెత్త సంక్షోభం!

చీపురుతో వీధులను తుడుచుకుంటారు, శిథిలాలను సేకరిస్తారు. చేతి తొడుగులు, గుండె మంటతో, మన వ్యర్థాలను, అవమానాల భారాన్ని మోస్తారు. 'మురికిగా ఉన్న వీధుల్లో, కలుషితమైన ప్రవాహాలలో/ మన కలల అవశేషాలను కాపాడతారు/ ప్లాస్టిక్ ముక్కల నుండి తుప్పు డబ్బాల వరకు/ మనం విసిరిన చెత్తను సేకరిస్తారు' అంటాడో కవి. పల్లెటూళ్ల నుంచి మహానగరాల వరకు, మురికిగుంతల నుంచి మహాసముద్రాల వరకు వారి శ్రమ అంతులేని పురోగతితో, మానవ వ్యర్థ మార్గాల మచ్చలను ఆవిష్కరిస్తుంది. వారు సేకరించే చెత్తతో, ఆశ యొక్క విత్తనాన్ని నాటుతారు, భయాలను తొలగిస్తారు. మనల్ని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మార్చుతారు. 'దుర్గంధం, చెత్తా చెదారం మధ్య,/ దృఢ నిశ్చయంతో, అచంచలమైన గర్వంతో,/ చెత్తను ఎత్తేవారు, అలుపెరుగని శ్రామికులు/ రాత్రింబవళ్లు మన భూమిని కాపాడుతూ ఉంటారు' కాగితాన్ని క్రమబద్ధీకరిస్తారు, గాజును చూర్ణం చేస్తారు, ప్లాస్టిక్‌ను రీసైక్లింగ్ చేస్తారు. అతను/ ఆమె చీపురు పట్టి ఆటుపోట్లతో పోరాడుతారు, ప్రకృతి అందాలను పునరుద్ధరించుతారు. వారే గ్లోబల్ గార్బేజ్ మ్యాన్‌లు. మన పారిశుధ్య కార్మికులు, మాన్యువల్ స్కావెంజర్లు. పీల్చే గాలి, తాగే నీరు కోసం తీసుకోవాల్సిన శ్రద్ధను, మన కర్తవ్యాన్ని వారు గుర్తు చేస్తారు. ఈ ప్రకృతిని రక్షించడానికి, పర్యావరణానికి కార్పొరేట్లు చేసిన గాయాలను నయం చేయడానికి వారు చేస్తున్న కృషి, నిర్వహిస్తున్న శ్రమ స్ఫూర్తిదాయకం. 'రాజకీయ స్వాతంత్ర్యం కంటే పారిశుధ్యం ముఖ్యం' అంటారు గాంధీజీ. వైద్యులు రోగం వచ్చిన తర్వాత చికిత్స చేస్తే, పారిశుధ్య కార్మికులు రోగాలు రాకుండా కాపాడుతున్న సామాజిక వైద్యులు. ప్రతిరోజూ ప్రపంచవ్యాప్తంగా 5 మిలియన్లకు పైగా పారిశుధ్య కార్మికులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పారిశుధ్య సేవలు నిర్వర్తిస్తున్న అదృశ్య యోధులు. కరోనా మహమ్మారి విలయతాండవం చేస్తున్న సమయంలో కూడా వెనుకడుగు వేయని ఫ్రంట్‌లైన్ వారియర్స్ వీరు. జూన్ 17న నిర్వహించే 'గ్లోబల్ గార్బేజ్ మ్యాన్ డే' ప్రపంచ పారిశుధ్య కార్మికులకిచ్చే గౌరవం. చెత్తను సేకరించడం నుండి పారవేసే ప్రక్రియ వరకు, వీరు తమ సేవలను ప్రపంచానికి ప్రతి రోజూ నిర్విరామంగా అందిస్తారు. చెత్తను తీయడంలో ఒక్క రోజు ఆలస్యం చేసినా అసౌకర్యాలు ఏర్పడి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. ఈ విధంగా, చెత్త సేకరించే పారిశుధ్య కార్మికులు సమాజాన్ని ఆరోగ్యంగా, పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రతిరోజూ గొప్ప సేవ చేస్తారు. దుర్వాసనలు పీల్చడం, రసాయనాలు, చెత్తను సేకరించడం, పారవేయడం ప్రపంచంలోని అత్యంత ప్రమాదకరమైన ఉద్యోగాలలో ఒకటిగా పరిగణించబడుతున్నది. ప్రపంచం ఏటా 200 కోట్ల టన్నుల ఘన వ్యర్థాలను ఉత్పత్తి చేస్తోంది. ఇది 2050 నాటికి రెట్టింపు అవుతుందని అంచనా. ఈ వ్యర్థాలలో ఎక్కువ భాగం సముద్రంలో కలుస్తోంది. ఇది పర్యావరణ సమస్య మాత్రమే కాదు, ఆరోగ్య, సామాజిక, న్యాయ సమస్య కూడా. 'ప్రకృతిని చెత్తగా మార్చడం ద్వారా దాని మీద మానవ సమాజం తనను తాను నిలబెట్టుకుంటున్నది' అంటారు సామాజికవేత్త మాసన్ కూలీ. ప్రపంచం అతి పెద్ద చెత్త సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. మానవాళి ద్వారా ఉత్పన్నమయ్యే చెత్త పరిమాణం పర్యావరణ వ్యవస్థలకు ముప్పుగా మారింది. వ్యర్థాలను తగ్గించడం, రీసైక్లింగ్ చేయడం ద్వారా భూమిని రక్షించడంలో, మానవ ఆరోగ్యాన్ని కాపాడటంలో పారిశుధ్య కార్మికులది కీలక పాత్ర. అయితే, వీరంతా సమాజంలో అట్టడుగున వున్నవారే. తక్కువ వేతనాలతో, ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేస్తున్నారు. మాన్యువల్ స్కావెంజర్ల పరిస్థితి మరీ దారుణంగా వుంటుంది. దీంతో విష రసాయనాలు, ఇతర ప్రమాదాలకు గురవుతారు. కనీస వేతనాలు, ప్రాథమిక హక్కులు కూడా లేని అత్యంత దీనమైన బతుకు వీరిది. వారికి న్యాయమైన వేతనాలు చెల్లించి, సురక్షితమైన పరిస్థితులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలది. ఇంటా బయటా ఉత్పత్తవుతున్న వ్యర్థాల పరిమాణాన్ని తగ్గించడానికి, పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన ప్రపంచ నిర్మాణానికి కలిసి పనిచేద్దాం. స్వచ్ఛమైన గాలి, నీరు, ఆరోగ్యకర వాతావరణం నిండిన ప్రపంచాన్ని సృష్టించుకుందాం. పరిశుభ్రమైన, సురక్షితమైన సమాజం కోసం నిరంతరం పనిచేసే పారిశుధ్య కార్మికులను గౌరవించడం మనిషిగా మన కనీస కర్తవ్యం.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## ఎలాన్ మస్క్ ఏపీకి వస్తారా?

అపప్రథ ఉంది. ఇటీవలి ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయానికి కారణాల్లో ఈ అంశం ఒకటిగా నిలిచిందని అంటున్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వం గత ఐదేళ్లలో పెద్ద ఎత్తున పెట్టుబడులు తెచ్చామని ప్రచారం చేసుకుంది. అయితే ప్రతిపక్షాలు మాత్రం దీన్ని తిప్పికొట్టాయి. వైఎస్ జగన్ ప్రభుత్వ విధానాలతో అమర్ రాజా, లులూ, జాకీ వంటి ప్రముఖ సంస్థలు రాష్ట్రాన్ని వదిలి తమ పెట్టుబడులను పక్క రాష్ట్రాలకు తరలించేశాయనే విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని మేనిఫెస్టోలో టీడీపీ, జనసేన పార్టీలు హామీ ఇచ్చాయి. దీంతో ప్రభుత్వంపై ఈ హామీని నిలుపుకోవాల్సిన బాధ్యత పడింది. కొత్త కంపెనీలు, పెట్టుబడులు వస్తేనే ప్రభుత్వ హామీ సాధ్యమవుతుంది. దీంతో కొత్త ప్రభుత్వం పెట్టుబడులు తీసుకురావడం, కొత్త కంపెనీల ఏర్పాటుపై దృష్టి సారించింది. ఈ క్రమంలో ఏపీ పరిశ్రమలు, వాణి జ్య శాఖ మంత్రిగా నియమితులైన టీజీ భరత్ తన పనిని మొదలుపెట్టేశారు. ప్రముఖ పారిశ్రామిక దిగ్గజం, స్పేస్ ఎక్స్, టెస్లా, ఎక్స్ సంస్థల అధిపతి అయిన ఎలాన్ మస్క్ కు ఆహ్వానం పంపారు. ఏపీకి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా టీజీ భరత్.. ఎలాన్ మస్క్ కు ఆహ్వానం పంపారు. వాస్తవానికి ఎలాన్ మస్క్ ఈ ఏడాది చివర్లో భారతదేశాన్ని సందర్శించాల్సి ఉంది. టెస్లా ఈ%-%కార్లకు సంబంధించిన అంశాలను చర్చించడానికి ఆయన దేశానికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏపీలోనూ పర్యటించాలని, ఏపీలో ఉన్న అవకాశాల గురించి తెలుసుకోవాలని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్.. ఎలాన్ మస్క్ ను కోరారు. "సార్ నేను భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రిని. మీరు భారతదేశాన్ని సందర్శించాలనుకుంటున్నారని, ఇక్కడ పెట్టుబడులు పెట్టడానికి అవకాశాలను పరిశీలిస్తున్నారని తెలుసుకున్నాను. మీరు డైనమిక్, దూరదృష్టి గల నాయకుడిగా.. మీ ప్రాజెక్టుల ఏర్పాటు కోసం ఆంధ్రప్రదేశ్ ను కూడా పరిశీలించాలని కోరుతున్నాను. చంద్రబాబు గారు తిరిగి ముఖ్యమంత్రి అయ్యారు. మీరు విన్న లేదా చూసిన హైదరాబాద్ ఆయన విజన్, నాయకత్వానికి నిదర్శనం. మీ భారత పర్యటన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ని సందర్శించాలని మేము మిమ్మల్ని హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాము. మా ముఖ్యమంత్రి మీ పెట్టుబడులకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందజేస్తారు. మీ వ్యాపారానికి ఆంధ్రప్రదేశ్ ఆకర్షణీయమైన గమ్యస్థానమని మీరు తెలుసుకుంటారనే నమ్మకం నాకు ఉంది. దయచేసి మీ ప్రయాణ ప్రణాళికలో మా రాష్ట్రాన్ని చేర్చవలసిందిగా అభ్యర్థిస్తున్నాం' అని టీజీ భరత్ ఎక్స్ లో కోరారు. ఈ మేరకు ఈ పోస్టును టెస్లా అధినేత ఎలాన్ మస్క్, టెస్లా, టెస్లా ఏషియా, టీడీపీ, చంద్రబాబు, ఏపీసీఎంవో ఖాతాలకు ట్యాగ్ చేశారు. ఏపీ ప్రభుత్వ ప్రయత్నాలు ఫలించి పెట్టుబడిదారులు, ప్రముఖ పారిశ్రామిక దిగ్గజాలు తమ సంస్థలను ఏపీలో ఏర్పాటు చేస్తే కూటమి ప్రభుత్వానికి ఈ అంశం గేమ్ చేంజర్ అవుతుందని అంటున్నారు. కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల కూడా సాకారమవుతుందని చెబుతున్నారు.

## బీజేపీలో కీలక నిర్ణయాలు!

జార్ఖండ్, జమ్మూ కాశ్మీర్‌లకు ఇంచార్జీల నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. మహారాష్ట్ర ఎన్నికల ఇంచార్జిగా కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్, కే ఇంఛార్జ్ గా అశ్వని వైష్ణవ్, హర్యానా ఇన్‌ఛార్జ్‌గా కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కో-ఇంఛార్జిగా బిప్లబ్ కుమార్ దేబ్, జార్ఖండ్ ఇంఛార్జ్‌గా కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కో-ఇన్‌చార్జ్‌గా అస్సాం సిఎం హిమంత బిస్వా శర్మ, జమ్మూ కాశ్మీర్ ఇన్‌ఛార్జ్ గా కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డిలను నియమించింది. దీంతో పాటు దేశంలోని అన్ని రాష్ట్రాల గవర్నర్లను త్వరలోనే మార్చనున్నట్లు తెలుస్తుంది. తెలంగాణ గవర్నర్ గా కేంద్ర పౌరసరఫరాల శాఖ మాజీ మంత్రి అశ్వని కుమార్ చౌబే పేరు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిని కర్ణాటక గవర్నర్ పంపే ప్రతిపాదన ఉన్నట్లు తెలుస్తుంది. ఇది ఇలా ఉంటే లోక్ సభ స్పీకర్ గా ఓం బిర్లాను మరోసారి ఎంపిక చేయనున్నట్లు తెలుస్తుంది. కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజు నిన్న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను సంప్రదించగా ఆయన మద్దతు తెలిపినట్లు తెలుస్తుంది.

## సమయం ఆసన్నమైంది !

మాజీ ముఖ్యమంత్రి జయలలిత నెచ్చెలి వీకే శశికళ కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ మేరకు తన మద్దతుదారులతో జరిగిన సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేసింది. అన్నాడీఎంకే పార్టీలోకి నా రీఎంట్రీ సమయం ఆసన్నమయింది. ఇటీవల వెలువడిన లోక్‌సభ ఎన్నికల్లో దారుణ పరాజయంతో ఏఐఏడీఎంకే పతనం అవుతుందని భావించాల్సిన అవసరం లేదు. 2026 శాసనసభ ఎన్నికల్లో తిరిగి గెలిచి తమిళనాడులో అమ్మ పాలనకు నాంది పలుకుతామని శశికళ అన్నారు. అన్నాడీఎంకే కార్యకర్తల పార్టీ అని, ఈ పార్టీని దివంగత నేతలు ఎంజీఆర్, జయలలిత చెక్కు చెదరకుండా పరిరక్షించారని శశికళ గుర్తుచేసింది. అలాంటి పార్టీలో ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని, పార్టీలో కుల రాజకీయాలను ప్రోత్సహించడాన్ని పార్టీ కార్యకర్తలు సహించరని ఆమె అభిప్రాయపడింది. జయలలిత కుల ప్రాతిపదికన రాజకీయాలు చేసి ఉంటే 2017లో పళనిస్వామి సీఎం అయ్యి ఉండేవారు కాదని, అందరినీ ఏకం చేసి అన్నాడీఎంకే పార్టీని బలోపేతం చేయడే తన లక్ష్యం అని, ఇందుకోసం తన ప్రయత్నం మొదలు పెట్టినట్లు వెల్లడించింది.

## ముంచిన జగన్ !

ఉండదగని వ్యక్తి వచ్చి రాష్ట్రానికి శాపంగా మారారు.. వైకాపా ప్రభుత్వం రాగానే రివర్స్ టెండరింగ్ చేపట్టారు. ఏజెన్సీతో పాటు సిబ్బందినీ మార్చారు. డయాఫ్రమ్ వాల్‌ను గత ప్రభుత్వం కాపాడు కోలేదు.. పోలవరం విషయంలో జగన్ క్షమించరాని తప్పులు చేశారు. 'ఈ ప్రాజెక్టుపై నేను వంద సార్లు సమీక్షించా.. 30 సార్లు సందర్శించా.. రూ. 446 కోట్లతో మరమ్మతులు చేసినా బాగవుతుందనే పరిస్థితి లేదు. సమాంతరంగా డయాఫ్రమ్ వాల్ కడితే రూ. 990 కోట్లు ఖర్చవుతుంది. గతంలో ప్రాజెక్టు నిర్మాణం కొనసాగి ఉంటే 2020 చివరి నాటికి పూర్తయ్యేది. పోలవరం పూర్తికి నాలుగు సీజన్లు కావాలని అధికారులు చెబుతున్నారు. అన్నీ సవ్యంగా జరిగితేనే నాలుగేళ్లు పడుతుందని అధికారులు అంటున్నారు". "ఎలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండ కూడదో ఇదొక కేస్ స్టడీ.. రూ. వేల కోట్ల ప్రజా ధనం వృథా అయ్యింది. అప్పుడే ప్రాజెక్టు చేపడితే తక్కువ ఖర్చుతో పూర్తయ్యేది. ప్రస్తుతం ప్రాజెక్టు వ్యయం పెరిగింది. నష్టం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి. ఏజెన్సీని మార్చ వద్దని కేంద్రం రాష్ట్రానికి చెప్పింది. అలా మార్చితే ప్రాజెక్టుకు జవాబుదారీ తనం ఉండదని చెప్పారు. ఏజెన్సీ లను మార్చడమే ప్రాజెక్టు ఆలస్యానికి కారణం. దీనికి బాధ్యత ఎవరు తీసుకుంటారు..? ప్రజలనే కాదు, మీడియాను, ప్రతిపక్ష నేతగా నన్ను కూడా ఇక్కడికి రానీయ లేదు. ప్రస్తుతం ప్రాజెక్టు అంతా క్లిష్టంగా మారిపోయింది. ఈ చిక్కుముడులు అన్నీ విప్పే ప్రయత్నం చేస్తున్నాం. ఈ ప్రాజెక్టు ద్వారా నదులు అనుసంధానం చేసి రాష్ట్రం లోని ప్రతీ ఎకరాకు నీరు ఇవ్వాలని కలలు కన్నా.. రాష్ట్రం లోని ప్రతి వక్తికి చెందిన ప్రాజెక్టు ఇది" అని చంద్రబాబు అన్నారు.

## పెద్ద ఆశలు

కట్టారు. చంద్రబాబు మీద ఉన్నత వర్గాలు మధ్యతరగతి దిగువ తరగతి అంతా కలసి మూకుమ్మడి ఓట్లు కూటమికి వేశారు అంటే చంద్రబాబుని చూసుకునే అని అంటున్నారు. దిగువ తరగతి వర్గం గురించి చెప్పుకోవాలంటే వారంతా బాబు ప్రభుత్వం నుంచి భారీ సంక్షేమ కోరుకుంటున్నారు.వృద్ధులకు నాలుగు వేల పెన్షన్ తో పాటు ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నదానికి వారు ఆకర్షితులు అవుతున్నారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు సదుపాయం, తల్లికి వందనం పేరిట ఏటా ఇచ్చే పదిహేను వేల రూపాయలు 18 ఏళ్లు పైబడిన వారి కోసం ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ పథకాలలో కొన్నింటిని నెరవేర్చడం ప్రభుత్వానికి చాలా సవాలుగా ఉంటుందని అంటున్నారు. మరో వైపు చూస్తే ఉన్నత వర్గాల ఆశలు వేరే విధంగా ఉన్నాయి. వారు అభివృద్ధి కోరుకుంటున్నారు. ఏపీకి ప్రత్యేక హోదా చంద్రబాబు తీసుకుని రాగలడని నమ్ముతున్నారు. హోదా వస్తే కనుక తమ వ్యాపారాలకు ఎంతో బాగుంటుందని ఆశిస్తున్నారు. అలాగే అమరావతి రాజధాని పూర్తి అయితే అన్ని రంగాలూ పరుగులు పెడతాయని వారు భావిస్తున్నారు. అలాగే వివిధ పన్నుల నుండి మినహాయింపు ప్రత్యేక ప్రోత్సాహకాలను కేంద్రం బాబు చొరవతో మంజూరు చేస్తుందని చాలా మంది ఉన్నత తరగతి ప్రజలు ఆశిస్తున్నారు. ఇక మధ్యతరగతి వర్గాలు చూస్తే పన్నులు తగ్గించాలని తమ పైన భారాలు మోపకుండా చూడాలని వారు కోరుకుంటున్నారు. చెత్త పన్ను రద్దు చేయాలని పెరిగిన విద్యుత్ ఇంటి పన్నులు తగ్గించాలని వారి కోరికగా ఉంది. అలాగే పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా తమ బిడ్డలకు ఉపాధి మార్గాలని చూపించాలని వారు కోరుకుంటున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని కూడా మధ్యతరగతి డిమాండ్ గా ఉంది. ఇలా అన్ని వర్గాల ప్రజలు గంపెడాశలు పెట్టుకున్నారు. ఏపీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తే ఆ ఫలాలు తాము అందుకోవాలని వారు ఆలోచిస్తున్నారు. అయితే ఏపీ పుట్టెడు కష్టాలలో ఉంది. ఈ పేద రాష్ట్రానికి చంద్రబాబు సీఎం అయ్యారు. అన్ని వర్గాల సంక్షేమం చూడడం రాష్ట్ర పెద్దగా బాబుకు తప్పనిసరి. ఆయన విశేష అనుభవంతో చేయగలరనే అంతా అంటున్నారు. అదే సమయంలో పరిస్థితులు కూడా అనుకూలించాలని అంటున్నారు. ప్రజల ఆకాంక్షలు చూస్తే చాలా పై స్థాయిలో ఉన్నాయి. మరి వాటిని బాబు సాకారం చేయడం అంటే అల్లా ఉద్దీన్ అద్భుత దీపం ఏదీ చేతిలో లేదు. అందువల్ల బాబుకు టైం ఇవ్వాల్సి ఉంటుంది. బాబు ఒక్కోటి సాధించుకుని రాగలరు అని అంతా నమ్ముతున్నారు. దీంతో వివిధ వర్గాల ప్రజల్లో కొత్త ప్రభుత్వంపై భారీ అంచనాలను బాబు ఏ స్థాయిలో సంతృప్తి పరచగలరన్నది రానున్న రోజులు తేల్చనున్నాయి.

## వైసీపీ జెండాలు పట్టుకోండి

సింహాచలం అప్పన్న దేవాలయాన్ని దర్శించుకుని.. అనంతరం.. స్థానిక విశాఖ పోలీసు కమిషనర్ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మంత్రి అనిత.. కొందరు పోలీసులు ఇంకా తమ తీరును మార్చుకోలేదన్నారు. వైసీపీ ఇంకా అధికారంలోనే ఉన్నట్టుగా వారు ఫీలవుతున్నారని తెలిపారు. ఇలాంటి వారు.. తమ యూనిఫాంను తీసేసి.. వైసీపీ కండువాలు కప్పుకొని రాజకీయాల్లో చేరాలని వార్నింగ్ ఇచ్చారు. తాను చార్జి తీసుకునేలోగానే నిర్ణయం తీసుకోవాలని.. తర్వాత మాత్రం ఉపేక్షించేది లేదని అన్నారు. రాష్ట్రంలో టీడీపీ నేతలపై దాడులు జరుగుతుంటే.. చూస్తూ కూర్చున్నారని విమర్శించారు. గంజాయి రవాణా, విక్రయాల విషయంలో కేసులు నమోదైనా.. వైసీపీ నాయకుల ప్రమేయం ఉందన్న కారణంగా పోలీసులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని మంత్రి అనిత వ్యాఖ్యానించారు. ఇలా ఎందుకు చేస్తున్నారో తనకు అర్థం కావడం లేదన్నారు. "ఇంకా వైసీపీనే అధికారంలో ఉంది అని మీరు అనుకుంటున్నారా? మీ పద్ధతి మార్చుకోండి! లేకపోతే యూనిఫాం తీసేసి.. వైసీపీ జెండాలు పెట్టుకోండి"అని అనిత సీరియస్ అయ్యారు. ఇదేసమయంలో రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి రవాణాకు ఉత్తరాంధ్ర కీలకంగా ఉందని.. గత వైసీపీ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించిందని.. కొంత మంది పోలీసులు కూడా సహకరించారని అన్నారు. కానీ, ఇప్పుడు అలాంటి పరిస్థితులు ఇకపై ఉండబోవన్నారు. అందరినీ.. అన్నింటినీ ప్రక్షాళన చేస్తామని మంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. మూడు నెలల్లో గంజాయికి పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేస్తామని చెప్పారు. ఒక టీచర్‌గా పిల్లలను సరిదిద్దినట్టుగానే వ్యవస్థను కూడా సరిదిద్దుతానన్నారు. అయితే.. అసలు మంత్రి కోపం ఎవరిపై? అనే చర్చ సాగుతోంది. విశాఖ నగర పోలీసు కమిషనర్ అయ్యన్నార్.. గతంలో టీడీపీ నేతలను కట్టడి చేశారు. నిరసనలు, ధర్నాలకు అడ్డుకట్ట వేశారు. పైగా ఆయన వైసీపీకి మద్దతారని అప్పట్లో టీడీపీ నాయకులు విమర్శించారు. ఈ నేపథ్యంలోనే విశాఖకు అప్పట్లో వైసీపీ సర్కారుబదిలీ చేసింది. అయినా.. ఆయన తీరు మారలేదు. ఈ క్రమంలో ఆయనను టార్గెట్ చేస్తూనే మంత్రి అనిత వ్యాఖ్యలు చేశారనే చర్చసాగుతోంది.

## జనసేన నుంచే డిప్యూటీ స్పీకర్!

నాయుడు ఆ పార్టీకి ఎక్కువ ప్రయారిటీ ఇస్తున్నారు. పవన్‌కు డిప్యూటీ సీఎం సహా కీలక శాఖలు అప్పజెప్పారు. ఆ పార్టీ నుంచి నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్‌కు కూడా కేబినెట్‌లో చోటు కల్పించారు. ఇప్పుడు ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేకే డిప్యూటీ స్పీకర్ పదవి ఇస్తారనే టాక్ వినిపిస్తోంది. వైసీపీ ఓటమికి జనసేన ప్రధాన కారణమని భావిస్తున్న చంద్రబాబు ఆ పార్టీకి ప్రయారిటీ ఇస్తున్నారు. జనసేనకు మరో పదవిని ఆఫర్ చేయనున్నారని తెలిసింది. అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ పదవిని జనసేనకే కేటాయిస్తారనే సమాచారం. ఇప్పటికే ఈ మేరకు జనసేన అగ్రనాయకత్వానికి బాబు సమాచారం అందించారని తెలిసింది. ఈ డిప్యూటీ స్పీకర్ పదవి కోసం కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి పేర్లను పవన్ సూచించినట్లు తెలిసింది. ఈ ఇద్దరిలో ఒకరికి డిప్యూటీ సీఎం పదవి ఇస్తారనే టాక్ ఉంది. మహిళల కోటాలో లోకం మాధవి వైపే పవన్, బాబు మొగ్గు చూపే అవకాశముందని అంటున్నారు. ఇక స్పీకర్ పదవిని రఘురామ కృష్ణరాజుకు ఇచ్చేందుకు బాబు సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది.

## పెద్ద మాస్టార్‌గా నారా లోకేష్!

రెండేళ్ళూ బొత్స సత్యనారాయణ ఈ శాఖను చూసారు. ఇపుడు లోకేష్ కి చంద్రబాబు ఏరి కోరి ఇచ్చారు. ఈ శాఖ కింద ప్రాథమిక ఎలిమెంటరీ పాఠశాలతో పాటు విశ్వవిద్యాలయాల గురించి కూడా చూడాల్సి ఉంది. చాలా పెద్ద శాఖ. దాంతో లోకేష్ ఈ శాఖ మీద ఫుల్ ఫోకస్ పెట్టేశారు. ఏపీలో లక్షా పాతిక వేల పై దాటి ఉపాధ్యాయులు ఉన్నారు. వీరితో పాటు లెక్చరర్లు వేలల్లో ఉన్నారు.విశ్వవిద్యాలయాలలో పనిచేసే అధ్యాపకులు ప్రొఫెసర్లు కూడా వేలల్లో ఉన్నారు వీరందరికీ సరైన దిశా నిర్దేశం చేయాల్సిన శాఖ మానవ వనరుల శాఖ. అంతే కాదు ఏపీలో పదుల సంఖ్యలో ఉన్న ప్రభుత్వ ప్రైవేట్ విశ్వవిద్యాలయాల పనితీరుని మథింపు చేయడం ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో ఉప కులపతుల నియామకం విషయంలోనూ కీలక నిర్ణయాలు తీసుకోవడం ఇలా చాలా బాధ్యతలు ఉంటాయి. వైసీపీ ప్రభుత్వం ఫేస్ రికగ్నైజేషన్ నిబంధన పెట్టడంతో ఉపాధ్యాయులు వ్యతిరేకంగా మారారు అన్న ప్రచారం ఉంది. మరి ఈ విషయంలో కొత్త విద్యా మంత్రి ఏ రకమైన నిర్ణయం తీసుకుంటారో చూడాల్సి ఉంది. అలా మారు మూల ప్రభుత్వ పాఠశాలలకు టీచర్లు సక్రమంగా వెళ్తున్నారా లేదా అన్నది చెక్ చేయడానికి ఏ రకమైన నిఘా వ్యవస్థ అనుసరిస్తారో చూడాలి. టీడీపీ ఇచ్చిన కీలక హామీలలో ఒకటైన తల్లికి వందనం హామీ లోకేష్ మంత్రిత్వ శాఖలోకే వస్తుంది. దాని వల్ల వచ్చే పేరు కూడా ఆయనకే దక్కుతుంది. అలాగే ఇంగ్లీష్ బోధన ఉండాలా వద్దా అన్న డెసిషన్ మీద కూడా అంతా చూస్తున్నారు. బై జ్యూస్ నుంచి కంటెంట్ తీసుకుని విద్యా బోధన చేస్తున్నామని గత ప్రభుత్వం చెప్పేది. దానిని కంటిన్యూ చేస్తారా లేదా అన్నది చూడాలి. టీచర్ల బదిలీలలో అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపణలు ఉన్నాయి. వాటి మీద కొత్త విద్యా మంత్రి ఏ రకమైన చర్యలు తీసుకుంటారు అన్నది కూడా చూడాల్సి ఉంది. నాడు నేడు కింద గత ప్రభుత్వం కొన్ని పాఠశాలలను బాగు చేసామని చెప్పింది.మరిన్ని దశలు ఉన్నాయి వాటిని కొనసాగిస్తారా అసలు వాటికి అయ్యే ఖర్చు ఎంత ప్రయోజనం ఎంత అన్నది కూడా సమీక్ష చేయాల్సి ఉంది. ప్రభుత్వ పాఠశాలకు పిల్లలు ఎక్కువగా హాజరయ్యేలా చూడాలని లోకేష్ తన తొలి సమీక్షలో అధికారులను ఆదేశించారు. ఇక జగన్ ప్రభుత్వానికి తొలి నిరసన టీచర్ల నుంచే వచ్చింది. ఇపుడు టీడీపీని అధికారంలోకి తెచ్చుకున్నది కూడా టీచర్లే. వారంతా గురువులు. కేవలం 42 ఏళ్ల వయసులో లోకేష్ పెద్ద మాస్టారు అవతారం ఎత్తబోతున్నారు. ఆయన ఈ బాధ్యతతో ఏ విధంగా విద్యా రంగంలో సంస్కరణలు తెస్తారు, లక్షలాది మంది టీచర్ల మన్ననలు ఎలా అందుకుంటారు అన్నది చూడాల్సి ఉంది. ఏది ఏమైనా లోకేష్ కి ఈ శాఖ చాలా సవాల్ గానే ఉంటుంది అని అంటున్నారు.

## జాక్ పాట్ కొట్టినట్లే !?

తనకు అప్పగించిన పనిని పూర్తి చేశారు. ఇక కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిన నల్లారి 2024 ఎన్నికల్లో రాజంపేట నుంచి ఎంపీగా కూటమి తరపున పోటీ చేసి వైసీపీ ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డి చేతిలో 76 వేల ఓట్ల తేడాతో ఓటమి చూసారు. దాంతో కూటమి నుంచి ఆయన గెలిచి ఉంటే కచ్చితంగా కేంద్రంలో క్యాబినెట్ మంత్రి అయి ఉండేవారు అని అంతా అనుకున్నారు. కానీ బ్యాడ్ లక్ గా కిరణ్ ఓటమి జరిగింది. అయితే ఈ ఆరున్నర పదుల రాజకీయ నేత జాతకం ఇంతటితో ముగిసిపోలేదు అని అంటున్నారు. ఆయన సెకండ్ ఇన్నింగ్స్ పొలిటికల్ గా కంటిన్యూ అవుతాయని కూడా అంటున్నారు. కిరణ్ పట్ల అటు బీజేపీ పెద్దలకు సానుభూతి ఉంది. ఆయన అనుభవం పట్ల రాజకీయంగా ఆయనకు ఉన్న అవగాహన పట్ల కేంద్ర పెద్దలకు గట్టి విశ్వాసం ఉందిట. ఏపీ సీఎం చంద్రబాబు సైతం కిరణ్ కి వీలైతే ఏదైనా పదవి ఇవ్వాలనే కోరుతున్నారు. ఈ నేపథ్యంలో కిరణ్ కుమార్ రెడ్డిని తెలంగాణా గవర్నర్ గా నియమిస్తారు అన్న ఊహాగానాలు ఒక్కసారిగా ఊపందుకున్నాయి. తమిళనాడు కి చెందిన తమిళ్ సై గవర్నర్ గా రాజీనామా చేశాక ఆ పదవి అప్పటి నుంచి ఖాళీగా ఉంది. ఇంచార్జితో నడిపిస్తున్నారు. దాంతో కిరణ్ కుమార్ రెడ్డిని గవర్నర్ గా తెలంగాణా రాజ్ భవన్ లోకి పంపుతారు అని అంటున్నారు. తెలంగాణాలో బీజేపీ ఎనిమిది ఎంపీ సీట్లు ఎనిమిది ఎమ్మెల్యే సీట్లు గెలిచి మంచి జోరు మీద ఉంది. 2023 ఎన్నికలను టార్గెట్ చేస్తోంది. ఈసారి కచ్చితంగా తెలంగాణా పీఠం అందుకోవాలని బీజేపీ చూస్తోంది. దాంతో అన్ని విధాలుగా అనుభవం ఉన్న కిరణ్ తెలంగాణా గవర్నర్ అయితే బీజేపీకి మేలు అవుతుందని ఆలోచిస్తున్నారుట. తెలంగాణా రాజకీయాల మీద కిరణ్ కుమార్ రెడ్డికి పూర్తి అవగాహన ఉండడం కూడా ప్లస్ పాయింట్ అవుతుందని భావిస్తున్నారుట. ఈ పరిణామాల నేపథ్యంలో తొందరలోనే నల్లారి వారు రాజ్ భవన్ లోకి ప్రవేశిస్తారు అని అంటున్నారు. సౌమ్యుడు వివాదరహితుడు రాజకీయ వ్యూహాలలో దిట్ట అయిన కిరణ్ కుమార్ రెడ్డిని గవర్నర్ ని చేయడం ద్వారా తెలంగాణాలో కాగల కార్యాన్ని నెరవేచుకోవడానికి బీజేపీ చూస్తోంది అని అంటున్నారు. ఇవన్నీ పక్కన పెడితే జాఇ పాట్ సీఎం అని ప్రత్యర్థుల చేత విమర్శలు వచ్చినా మూడేళ్ల పాటు ఉమ్మడి సీఎం పదవిని గట్టిగా పనిచేసి ఎన్నో సమస్యలను నిభాయించుకుని వచ్చిన కిరణ్ కుమార్ రెడ్డి గవర్నర్ పోస్టుతో మరో జాక్ పాట్ కొట్టబోతున్నారు అని అంటున్నారు. ఈ పదవిలో సైతం ఆయన రాణిస్తారు అని అంటున్నారు.

## జగన్ కోసం కాదు !

ప్యాలెస్‌పై మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు గుడివాద అమర్‌నాథ్ రియాక్ట్ అయ్యారు. రుషికొండ ప్యాలెస్‌ను జగన్‌కోసం నిర్మించుకోలేదన్నారు. దీనిని ప్రభుత్వం కోసమే నిర్మించారని తెలిపారు. తమ ప్రభుత్వమే మరోసారి వస్తుందని ఆశించామని.. అయితే.. ప్రజా తీర్పు వేరే విధంగా ఉందని తెలిపారు. ఇప్పటి వరకు జగన్ ఒక్కసారికూడా ఇక్కడకు రాలేదన్నారు. జగన్‌కు ఆ ఆశ కూడా లేదన్నారు. ఈ ప్యాలెస్‌ను ప్రస్తుత ప్రభుత్వం తన అవసరాలకు ఎలాగైనా వినియోగించుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. దీనిని ఆలోచించడం మానేసి వైసీపీ నేతలు, జగన్‌పై విమర్శలు చేస్తే.. ఏమీ రాదని గుడివాడ వ్యాఖ్యానిం చారు. ప్రతి విషయాన్ని వివాదం చేయడం మానుకోవాలని సూచించారు. విశాఖను జగన్ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ చేయాలని అనుకున్నారని కానీ, అప్పట్లోనూ ప్రతిపక్షాలు అనేక ఇబ్బందులు పెట్టి అడ్డుకున్నాయని తెలిపారు. రుషి కొండ అనధికార కట్టడం కాదని మాజీ మంత్రి తెలిపారు. దీనికి సంబంధించి పూర్తిప్లాన్ ప్రభుత్వం దగ్గరే ఉందని తెలిపారు. గతంలోనే జగన్.. రుషి కొండ నిర్మాణానికి సంబంధించి.. ముగ్గురు ఐఏఎస్‌లతోకూడిన కమిటీని నియ మించారని గుడివాడవివరించారు. వారు చేసిన సూచనలు, ఇచ్చిన నివేదిక ఆధారంగానే నిర్మాణాలు చేపట్టారని వివరించారు. తాము కూడా విమర్శలు చేయగలమని.. గతచంద్రబాబు ప్రభుత్వంలో ఎంత ప్రజాధనం దుర్వినియోగం అయిందో వారు ఆలోచించుకోవాలని అన్నారు. కానీ, తాము అలాంటి వివరాలు చెప్పదలుచుకోలేదని.. గౌరవంగా వ్యవహరిస్తున్నామని మాజీ మంత్రి చెప్పారు.

## కాపుల సంక్షేమానికి కృషి చేస్తున్నాం

**- ఎన్నికల్లో కూటమి విజయానికి బాటలు వేశాం**
**- కాపు సంక్షేమ సంఘం నాయకులు**




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
స్థానిక వి ఎల్ పురంలో గల వీరభద్ర టెంట్ హౌస్ వద్ద కాపు సంక్షేమ సంఘం 10వ వార్డు ఇంచార్జ్ పల్లింటి సంజీవ్ ఆధ్వర్యంలో 10,11 వార్డుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి బొర్రా పోతురాజు స్వాగతం పలికారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన వక్తలు మాట్లాడుతూ ఈ సంఘం 2014వ సంవత్సరములో స్థాపించామని, కాపుల్లో ప్రతిభ కలిగిన పేద విద్యార్థి విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడం కోసం అనేక విద్యాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, కాపులలో చనిపోయిన పేదలకు మట్టి ఖర్చు కింద కొంత నగదు, నిత్యావసర సరుకులు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సంఘాన్ని అభివృద్ధి చేస్తూ ఇంకా మంచి కార్యక్రమాలు చేయడానికి అందరి సహకారం కావాలని కోరారు. పవన్ కళ్యాణ్ కోసం కూటమికి మద్దతుగా ఎన్నికలకు ముందు ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని విజయవంతం చేసి కూటమి విజయానికి కాపులందరూ ఏకతాటి మీదకు వచ్చి పని చేయడంద్వారా ఇంతటి ఘనవిజయం సాధించడం జరిగిందన్నారు. ఈ ఘన విజయంలో ముఖ్య భూమిక వహించిన కాపులందరికీ ధన్యవాదాలు తెలిపారు. కులంలో ఎవరికైనా అన్యాయం జరిగితే సంఘం అండగా ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.అలాగే 10వ వార్డు ఇన్చార్జిగా ఉన్న సంజీవ్ సేవలను నగరానికి కూడా అవసరమని గుర్తించి నగర కమిటీలో తీసుకోవడానికి కమిటీ నిర్ణయం చేసిందని తెలిపారు. ఈ సందర్భంగా సంజీవ్ ని అతిథులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అధ్యక్షులు రామినీడి మురళి, అధ్యక్షులు అల్లూరి శేషు నారాయణరావు, ప్రధాన కార్యదర్శి చింతం వీరబాబు, సలహాదారులు ఎం ఎం వి ఎస్ ఎస్ సాయిబాబా(మీసాల నాగు), సలహాదారులు దొండపాటి సత్యంబాబు(ఛాంబర్ ఆఫ్ కామర్స్ పూర్వ అధ్యక్షులు),ఆకుల వెంకటేశ్వరరావు, యెనుమల రంగబాబు విచ్చేశారు. ఈ కార్యక్రమాన్ని 10,11 వార్డుల కార్యదర్శులు బత్తుల సత్తిబాబు, కొటికలపూడి విజయ్ కృష్ణ పర్యవేక్షించారు.రైల్వే నాగేంద్ర, బత్తిన నారాయణరావు, ఉప్పునూరి దుర్గాప్రసాద్,బండి సత్య ప్రసాద్, వైవిడి ప్రసాద్, గుణ్ణం శ్యామ్ సుందర్, బయ్యపునీడి సూర్య,మంచాల సునీల్, విన్నా వాసు, అల్లాటి రాజు,చక్రపాణి, నల్లంశెట్టి వీరబాబు, అడపా మణి, కంది భవాని,గుంటి వెంకటరమణ,కోసూరి శ్రీనివాసరావు, పసుపులేటి చైతన్య, నడిమింటి అప్పాజీ,టెక్కలి అప్పలరాజు, తలారి సురేష్,వెంట్రపాటి సత్తిబాబు, పెద్ద సంఖ్యలో సంఘీయులు పాల్గొన్నారు.

## వరాహ నృసింహస్వామికి

**రూ.50 వేల విలువచేసే తంజావూరు తెర**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
స్థానిక కోరుకొండ రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామి సేవ కోసం రాజమండ్రి నగరానికి చెందిన పైండా వీర వెంకటేశ్వరరావు(రవి), విశాలాక్షి,గ్రంధి నాగార్జున, లావణ్య రూ.50 వేల విలువ చేసే తంజావూరు పెయింటింగుతో ఉన్న తెరను సమర్పించారు.వరాహ నృసింహ స్వామిని దర్శించుకున్న వారు ఈసందర్భంగా తంజావూరు పెయిం టింగుతో ఉన్న ఆధ్యాత్మిక తెరను భక్తిశ్రద్ధలతో స్వామివారి సేవ కోసం ఆలయానికి సమర్పించారు.కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, అర్చకులు పాల్గొన్నారు.

## కుంగ్ ఫు కరాటే ల్లో విద్యార్థులు ప్రతిభ

**మండపేట విశ్వం వాయిస్ న్యూస్ :**
మండపేట లోనీ న్యూ డ్రాగన్ చైనీస్ కుంగ్ ఫు వ్యవస్థాపకులు గ్రాండ్ మాస్టర్ పిట్ట రాజబాబు ఆధ్వర్యం లో కుంగ్ ఫు కరాటే పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బెల్ట్ టెస్ట్ లో సంస్థ లో శిక్షణ పొందిన విద్యార్థులు పలు బెల్టు సాధించారు. ఎల్లో బెల్ట్ విభాగం లో రంది చక్రి ధరహస్, రంధి జైవీర్ ,వాసంశెట్టి హేమాన్ష శ్రీ సాయి,వారా యశ్వన్ కుమార్,ముమ్మిడివరపు రిత్విక్ బెల్టులు సాధించారు.ఆరంజ్ బెల్ట్ విభాగం లోఊడి ఈశ్వర్, రిమ్మలపూడి వీర శ్రీ వాత్సవ్ లు బెల్ట్ లు కైవసంచేసు కున్నారు.గ్రీన్ బెల్ట్ విభాగం లో కొత్త సృజయ్,బ్రౌన్ బెల్ట్ విభాగంలో రిమ్మలపూడి సూర్య శ్రీ కృష్ణ భూపతిబెల్టులు సాధించారు.



# పోలవరానికి కేంద్రం లక్షా 20 వేల కోట్లు కేటాయించాలి

**-ఆదివాసీ మహాసభ న్యాయ సలహాదారు సూర్యనారాయణ డిమాండ్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
కొత్త భూసేకరణ చట్టం ప్రకారం లక్షా 70 వేల ఎకరాలకు 36 లక్షల చొప్పున నష్టపరిహారంగా 61 వేల కోట్లు కేటాయించాలని ఆదివాసీ మహాసభ న్యాయసలహాదారు అయినాపురపు సూర్యనారాయణ డిమాండ్ చేసారు. ఇంకా 93 వేల కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాల్సి ఉందని, సవరించిన అంచనాల ప్రకారం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేయాలని కోరారు. ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం వేసిన లెక్కల ప్రకారం రెండు జిల్లాలలోను 1,05,601 కుటుంబాలు నిర్వాసితులవుతున్నారని, వీరిలో 56 వేల 504 మంది ఎస్టీ కుటుంబాలు ఉంటే అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన వారు 43,689, ఏలూరు జిల్లాకు చెందిన 12,815 కుటుంబాలు ఉన్నాయన్నారు. ఇప్పటివరకు కేవలం 13 వేల కుటుంబాలకు మాత్రం అర్ అండ్ కల్పించారని, ఇంకా 92 వేల కుటుంబాలకు పునరావాసం కల్పించి నష్టపరిహారం చెల్లించాల్సి ఉందని దీనికి 96 వేల కోట్ల రూపాయలు అవసరమవుతాయన్నారు. హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పూర్తిచేసిన తరువాత మాత్రమే పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరారు. దీనితో పాటు ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యం అయినందున అంచనా వ్యయం కూడా బాగా పెరిగిపోయిందని, కేంద్ర ప్రభుత్వం లక్షా 20 వేల కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేసారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని 2024-25 నాటి బడ్జెట్ కేంద్రానికి సమర్పించాలని ఇప్పటికే నూతనంగా బాధ్యతలు చేపట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులకు ఈ మెయిల్ ద్వారా లేఖలు పంపినట్టు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఆమోదించకపోతే ఈ జాతీయ ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలు కేంద్రానికి అప్పగించాలని ఆదివాసీ మహాసభ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. పోలవరం నుంచి జనసేన, రంపచోడవరం నుంచి టీడీపీకి చెందిన ఎమ్మెల్యేలు ఎన్నికైనందున వారిపై మరింత బాధ్యత ఉందన్నారు. గతంలో 10 లక్షలు నష్ట పరిహారం ఇస్తామని జగన్మోహన్ రెడ్డి జివో ఇచ్చారని దాని అమలుపై ఒక్క అడుగు కూడా పడలేదని ఆరోపించారు. ఇటువంటి అమలు చట్టం, పీసా చట్టం,ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ఉల్లంఘించ వద్దని కోరారు. ఎస్టీలే అధికంగా భూములు కోల్పోయే జాబితాలో ఉన్నారని వారికి నష్టపరిహారం చెల్లించకపోవడం, పునరావాసం కల్పించకపోవడం కూడా చట్ట ఉల్లంఘన కిందకే వస్తుందని పేర్కొన్నారు. ప్రధాని మోదీ రెండేళ్లలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారని అది కార్యరూపం దాల్చేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని కోరారు. సమావేశంలో ఆదివాసీ మహాసభ అల్లూరి సీతారామరాజు జిల్లా నాయకులు అరగంటి వీరభద్రారెడ్డి, కెచ్చెల అబ్బాయి రెడ్డి, మడకం ప్రమీల రాపోలవరానికి కేంద్రం లక్షా 20 వేల కోట్లు కేటాయించాలి..

**ఆదివాసీ మహాసభ న్యాయ సలహాదారు సూర్యనారాయణ డిమాండ్,రాజమహేంద్రవరం :** కొత్త భూసేకరణ చట్టం ప్రకారం లక్షా 70 వేల ఎకరాలకు 36 లక్షల చొప్పున నష్టపరిహారంగా 61 వేల కోట్లు కేటాయించాలని ఆదివాసీ మహాసభ న్యాయసలహాదారు అయినాపురపు సూర్యనారాయణ డిమాండ్ చేసారు. ఇంకా 93 వేల కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాల్సి ఉందని, సవరించిన అంచనాల ప్రకారం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేయాలని కోరారు. ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం వేసిన లెక్కల ప్రకారం రెండు జిల్లాలలోను 1,05,601 కుటుంబాలు నిర్వాసితులవుతున్నారని, వీరిలో 56 వేల 504 మంది ఎస్టీ 43,689, ఏలూరు జిల్లాకు చెందిన 12,815 కుటుంబాలు ఉన్నాయన్నారు. ఇప్పటివరకు కేవలం 13 వేల కుటుంబాలకు మాత్రం అర్ అండ్ కల్పించారని, ఇంకా 92 వేల కుటుంబాలకు పునరావాసం కల్పించి నష్టపరిహారం చెల్లించాల్సి ఉందని దీనికి 96 వేల కోట్ల రూపాయలు అవసర మవుతాయన్నారు. హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పూర్తిచేసిన తరువాత మాత్రమే పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరారు. దీనితో పాటు ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యం అయినందున అంచనా వ్యయం కూడా బాగా పెరిగిపోయిందని, కేంద్ర ప్రభుత్వం లక్షా 20 వేల కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేసారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని 2024-25 నాటి బడ్జెట్ కేంద్రానికి సమర్పించాలని ఇప్పటికే నూతనంగా బాధ్యతలు చేపట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులకు ఈ మెయిల్ ద్వారా లేఖలు పంపినట్టు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఆమోదించకపోతే ఈ జాతీయ ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలు కేంద్రానికి అప్పగించాలని ఆదివాసీ మహాసభ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. పోలవరం నుంచి జనసేన, రంపచోడవరం నుంచి టీడీపీకి చెందిన ఎమ్మెల్యేలు ఎన్నికైనందున వారిపై మరింత బాధ్యత ఉందన్నారు. గతంలో 10 లక్షలు నష్ట పరిహారం ఇస్తామని జగన్మోహన్ రెడ్డి జివో ఇచ్చారని దాని అమలుపై ఒక్క అడుగు కూడా పడలేదని ఆరోపించారు. ఇటువంటి అమలు వీలుకాని జిఓలు ఇచ్చి నిర్వాసితులకు నష్టం చేకూర్చేలా భూసేకరణ చట్టం, పీసా చట్టం,ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ఉల్లంఘించ వద్దని కోరారు. ఎస్టీలే అధికంగా భూములు కోల్పోయే జాబితాలో ఉన్నారని వారికి నష్టపరిహారం చెల్లించకపోవడం, పునరావాసం కల్పించకపోవడం కూడా చట్ట ఉల్లంఘన కిందకే వస్తుందని పేర్కొన్నారు. ప్రధాని మోదీ రెండేళ్లలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారని అది కార్యరూపం దాల్చేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని కోరారు. సమావేశంలో ఆదివాసీ మహాసభ అల్లూరి సీతారామరాజు జిల్లా నాయకులు అరగంటి వీరభద్రారెడ్డి, కెచ్చెల అబ్బాయి రెడ్డి, మడకం ప్రమీల రాణి, గిడుతూరి చిన్నారావు, ఏలూరు జిల్లా నాయకులు మిడియం వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా నగర అధ్యక్షుడుగా అడపా శ్రీహరి అనుభవం లేని వ్యక్తిగా అనర్హుడు

**- పార్టీ ఓటమికి కారణం అడపా శ్రీహరి,కొంత మంది కోటరీలు**
**- నైతిక బాధ్యత వహించి రాజీనామా చెయ్యాలి**
**- బర్రే కొండబాబు సూచన**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
గతంలో పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తలు,వార్డు ఇన్చార్జుల సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి ప్రసంగిస్తూ పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్‌కి రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా 30,000 మెజార్టీ రాకపోతే తక్షణమే నేను రాజీనామా చేస్తానని చాలా గొప్పగా అందరిలో ప్రకటించారు. పార్టీ రాష్ట్రంలో ఓడిపోయింది. ఇక్కడా ఓడిపోయింది.కానీ ఆయన మాత్రం ఇంతవరకు రాజీనామా చేయలేదు. ఆయనకు నైతిక విలువలు లేవు అనేది అందరికీ అర్థమైపోయింది. విలువలు లేని వ్యక్తి , అనుభవం లేని వ్యక్తి,ఆచరణలేని వ్యక్తి ఎట్టి పరిస్థితుల్లో నగర అధ్యక్షుడుకి సరిపోరు.తక్షణమే నైతిక బాధ్యత వహించి అడపా శ్రీహరి రాజీనామా చెయ్యాలి. నిజమైన పార్టీ విధేయుడు అయితే మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి సన్నిహితుడైతే వెంటనే రాజీనామా చెయ్యాలి. ఇప్పుడేంటి ఆయన పార్టీని ప్రక్షాళన చేసేది?చక్కగా ఉన్న పార్టీని శ్రీహరి పచ్చడి పచ్చడిగా చేశారు.ఏ వార్డులో కూడా వార్డు ఇన్చార్జికి పట్టు లేకుండా చేశారు.గతంలో నగర మాజీ అధ్యక్షుడు నందెపు శీను బొమ్మన రాజ కుమార్, మాజీ ఎమ్మెల్యే, చాలా అనుభవజ్ఞుడైన రౌతు సూర్యప్రకాశరావుగారు, మాజీ ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ, అలాగే మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ మార్గాని భరత్ దగ్గర నగర అధ్యక్షుడిగా పని చేశారు. కానీ నందెపు పార్టీని బలోపేతం చేయలేకపోయాడు.అంతేకానీ పార్టీని భ్రష్టత్వం చేయలేదు. సపరేట్ కోటరీ మాత్రం పెట్టుకోలేదుఅడపా శ్రీహరిలాగా పార్టీని నాశనం చేయలేదు. మళ్లీ ఇప్పుడు అడపా శ్రీహరి కొత్త డ్రామాతో బయలుదేరుతున్నారు.పార్టీకి పూర్తిగా విధేయుడుగా పార్టీని బలోపేతం చేయాలనుకుంటే ముందుగా అధ్యక్ష పదవికి రాజీనామా చేసి జెండా భుజం మీద వేసుకొని నగరంలోని అన్ని వార్డులు తిరగాలి. నాయకులు,కార్యకర్తల్ని కలవాలి.రూముల్లో కూర్చొని వ్యూహాలు రచించి రహస్య వర్గాన్ని ఏర్పాటు చేసుకుంటే పార్టీ ప్రజల్లో బలోపేతం కాదు.పార్టీ అధికారంలో ఉన్న రోజుల్లోనే ఆయన పార్టీని బలోపేతం చేయలేకపోయారు. ఇప్పుడేం చేయగలరు! ఇలాంటి వాళ్ళు 100 మంది కూడా ఏమి చేయలేరు. ప్రెస్ క్లబ్ లో జరిగిన ప్రెస్మీట్లో ఆయనే ఒప్పుకున్నారు.రాష్ట్ర రాజకీయాలు మాట్లాడే అర్హత నాకు లేదు. అనుభవం లేదని ఆ మాత్రం అనుభవం లేనివారు నగర అధ్యక్షుడుగా దేనికి?ప్రజల్లో పార్టీ నవ్వుల పాలవుతుంది? నగర అధ్యక్షుడు అంటే అంకితభావం, కార్యకర్తలు స్ఫూర్తినింపేవాడు, అనునిత్యం ప్రజల కోసం పోరాడేవాడు ఉండాలే తప్పితే ఏ కులానికో, ఏ మతానికో, ఏ వర్గానికో ఇలాంటి పదవులు ఇస్తే పార్టీ ఇలాగే ఉంటుంది. ఇప్పటికైనా కూడా రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి చుట్టూ ఉండే కొటరీ, భజనపరుల మీద దృష్టి కేంద్రీకరించాలి. నిజమైన కార్యకర్తలను గుర్తించండి.అప్పుడే పార్టీ కూడా ప్రజల్లో బలోపేతం అవుతుందని రాజకీయ పండితులు, మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ ఉండవల్లి అరుణ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ తెలియజేశారు.రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లేదని, కేవలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి, మధ్యలో వాలంటరీలు,చివర్లో ఓట్లు వేసే ప్రజలు తప్పితే ఎక్కడా కూడా కార్యకర్తల బలం లేదనేది ఉండవల్లి రాజకీయ అనుభవంతో అన్నారు. నిజమే వాలంటరీలు అంకితభావంతో ఉద్యోగం చేస్తారు తప్పితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎందుకు పని చేస్తారు? కాబట్టి రాష్ట్ర నాయకులు,రీజనల్ కోఆర్డినేటర్స్ పెద్దలందరూ కూడా నిజమైన కార్యకర్తల్ని, పార్టీని బలోపేతం చేసే వారిని గుర్తిస్తే తప్పా రాబోయే రోజుల్లో పార్టీకి చాలా నష్టం వాటిల్లుతుందని నా అనుభవంతో నేను కూడా తెలియజేస్తున్నాను. ఒక రకంగా చెప్పాలంటే నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి పార్టీ ఆఫీసులో తన రూములో కూర్చొని చేసి ఎస్సీ, ఎస్టీ బీసీ,మైనార్టీ వర్గాలని పార్టీ ఆఫీసులో లేకుండా చేసి కేవలం అగ్రవర్ణాలకే అగ్ర తాంబూలాలు అందించే విధంగా పనిచేశారు. నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి ని ఉన్నా తక్షణమే పార్టీ పదవులను తొలగించి వాళ్ళని కార్యకర్తలుగా ప్రజల్లో తిప్పండి. అప్పుడు అర్థమవుతుంది వీళ్ళు పార్టీకి ఏం చేస్తారో. దారుణమైన ఓటమి పరిస్థితుల్లో కూడా అడపా శ్రీహరి కార్యకర్తలని మభ్యపెట్టే మాటలు ఆపాలని తెలియజేస్తున్నాను.రాబోయే రోజుల్లో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల్లో పర్యటిస్తారని తెలుస్తుంది.నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి రాజీనామా చేయకపోతే అతను చేసిన తప్పిదాలను మా నాయకుడు దగ్గర ప్రస్తావిస్తాము.అవకాశం దొరికితే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కూడా కలిసి రాజమండ్రి నగర పార్టీ పరిస్థితులు తెలియజేస్తాను.నగర అధ్యక్షుడు శ్రీహరి పార్టీ ఆఫీసు లో ఉన్నంతవరకు కీడు తప్పా పార్టీకి మేలు జరగదు. శ్రీహరి ఉన్నంతకాలం కార్యక్రమాలకి దూరంగా ఉండటమే ఉత్తమం అనిపిస్తుంది. గౌతమీ జీవ కారుణ్య సంఘం చైర్మన్ పదవి నామినేటెడ్ పదవని, పార్టీ దళితులను గుర్తించి ఇచ్చిన పదవని కాబట్టి దళితులకు విలువలు పెరిగే విధంగా నేను నైతిక బాధ్యత వహించి రాజీనామా చేశాను.అడపా శ్రీహరి పార్టీని అడ్డం పెట్టుకొని ఎదగాలనే ఆలోచనతోనే వచ్చారు తప్పితే పార్టీని బలోపేతం చేసేందుకు రాలేదు.జగన్ని అడ్డం పెట్టుకొని అన్ని రకాలుగా కార్యకర్తలని, పార్టీని వాడుకొని ఎదిగిపోవాలని ఆయన చేసిన కుట్రలు , కుతంత్రాలను కార్యకర్తలు ఎప్పుడో పసిగట్టారు. అడపా శ్రీహరి మాటలు ఇక ఎవరూ నమ్మే పరిస్థితి లేదు. మా అంబేద్కర్,మా పూలే ఆశయాల కోసం మేము ఎల్లప్పుడూ పని చేస్తూనే ఉంటాం. శ్రీహరి రాజీనామా చేయని పక్షంలో మా ప్రణాళికని మేము సిద్ధం చేసుకుంటాం.

# మంత్రి సుభాస్ పుట్టిన రోజు వేడుకల్లో యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి



**రామచంద్రపురం,విశ్వం వాయిస్ న్యూస్ :**
నియోజకవర్గం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పుట్టిన రోజు వేడుకలు ఈ రోజు తను పోటీ చేసిన నియోజకవర్గంలో ఘనం గా జరిగాయి.ఈ పుట్టిన రోజు వేడుకలుకి స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పాల్గొని మంత్రి సుభాష్ నీ దుషాలువ సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ మీడియాతో మాట్లాడుతూ సుభాష్ తో నాకు అనుబంధం రాజకీయాలకు రాక ముందు నుండి కూడా పల్లం రాజు మరియు మంత్రి సుభాష్ లతో తనకి మంచి స్నేహబంధం ఉందని కావున ఈ ఎలక్షన్లో వారికి మద్దతుగా నిలవడం జరిగిందని రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేకుండా కేవలం స్నేహపూర్వకంగానే కలిసి శుభాకాంక్షలు తెలియజేశానని తెలిపారు. అంతేకాకుండా ప్రజలు నమ్మకంతో గెలిపించిన నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రిగా బాధ్యతలు చేపట్టిన రోజు నుండి ప్రజలకు సేవ చేసుకుంటూ వెళ్లాలని తనని నమ్ముకున్న పేద ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉండాలని సుభాష్ కోరడం జరిగిందనీ ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా గంధం పల్లం రాజు,జన సేన పార్టీ నాయకుడు పోలిశెట్టి చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...






# పి.డి.ఎస్. బియ్యం లారీనీ పట్టివేత

## రేషన్ బియ్యాన్ని అక్రమ నిల్వలు, అక్రమరవాణా పై నిరంతరం నిఘా

## ఎవరైనా అమ్మడం కొనడం చేసిన అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

## రీజనల్ విజిలెన్స్ ఎస్.పి కె.ఎస్.ఎస్.వి. సుబ్బారెడ్డి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలో పి.డి.ఎస్ బియ్యం అక్రమ నిల్వలు, అక్రమ రవాణా పై నిరంతరం నిఘా కొనసాగుతుందని ఎవ్వరైనా పి.డి.ఎస్ బియ్యాన్ని కొనడం, అమ్మడం చేస్తే సదరు అటువంటి వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రీజనల్ విజిలెన్స్ ఎస్.పి కె.ఎస్.ఎస్.వి. సుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం తూర్పు గోదావరి జిల్లాలోని నల్లజర్ల మండలములోని జగన్నాధపురం పుంత రోడ్డు సమీపములోని అశోక్ లేలాండ్ లారీ వాహనం నంబర్ సిజి 04 పి పి 7738 లో పి.డి.ఎస్ బియ్యంతో వెళ్ళుతుందన్న సమాచారముతో విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ మరియు సివిల్ సప్లయ్స్ అధికారులతో సదరు వాహనంను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి.డి.ఎస్ బియ్యంతో వెళుతున్న అశోక్ లేలాండ్ లారీ వాహనం నందు గల 600 బస్తాలు సుమారు 30,000 కేజీల గల పి.డి.ఎస్ బియ్యంను గుర్తించడమైన దన్నారు.పి.డి.ఎస్ బియ్యంను జగన్నాధపురం పుంత రోడ్డు నందు శ్రీను అనే వ్యక్తి లారీలో లోడు చేసినట్లు లారీ డ్రైవరు కార్తీక్ తెలిపియున్నారన్నారు. సదరు పి.డి.ఎస్ బియ్యం రాధకృష్ణ ఆగ్రో టెక్ ప్రైవేట్ లిమిటెడ్, రాయపూర్, చతీష్‌గఢ్‌కు రవాణా చేయుచున్నారని తెలిపారు. అక్రమంగా 30,000 కేజీల రేషన్ బియ్యం విలువ సుమారు రూ 56,65,000/- లు ఉంటుందన్నారు. రేషన్ బియ్యం తో వెళుతున్న పైన తెలిపిన వాహనంను సివిల్ సప్లయ్స్ అధికారులు, నల్లజర్ల వారు సీజ్ చేసి 6-ఏ క్రింద కేసు నమోదు చేసి సంబందిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు కొరకు పోలీసు స్టేషన్ కు సిఫారసు జరిగిందని తెలిపారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలో పి.డి.ఎస్ బియ్యాన్ని అక్రమ నిల్వలు, అక్రమ రవాణా పై నిరంతరం నిఘా కొనసాగుతుందని, ఎవరైనా అమ్మడం కొనడం చేసిన అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ అధికారులు జగన్నాధరెడ్డి, జీవానందం, వీరబాబు, సి.ఎస్.డి.టి టి. సత్యనారాయణ మరియు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే వేగుళ్ళ పరామర్శలు

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** బిక్కవోలు రాయవరం మండలంలలో ఇటీవల మరణించిన పలువురి కుటుంబ సభ్యులను శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు పరామర్శిం చారు. కొమరిపాలెం లో ఇటీవల మరణించిన మురళీ మోహన్ రైస్ మిల్లు అధినేత చింతా పాండురంగా రెడ్డి కుటుంబ సభ్యులను పసలపూడి గ్రామంలో ఇటీవల మరణిం చిన చింతా సూరయమ్మ, కిల్లి పూర్ణిమ, కర్రి వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ పరామర్సలలో ఎమ్మెల్యే వెంట మాజీ జెడ్.పి.టి.సి కర్రి కృష్ణారెడ్డి, నల్లమిల్లి సత్యనా రాయణరెడ్డి, అనసూరి శ్రీనివాసరావు, కొవ్వూరి సుధాకరరెడ్డి, నల్లమిల్లి వెంకన్నబాబు, సత్తి వెంకట కృష్ణా రెడ్డి, నల్లమిల్లి అప్పారెడ్డి, కొవ్వూరి వెంకటేశ్వరరావు, చింతా వెంకటరెడ్డి, కొవ్వూరి బులిరెడ్డి, కర్రి గోపాలకృష్ణారెడ్డి, పడాల సత్యనారా యణ రెడ్డి, నల్లమిల్లి సతీష్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



## ఎంపీ పురందేశ్వరికి జిల్లా భట్రాజుల

# సంఘం శుభాకాంక్షలు

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:**

తూర్పుగోదావరి జిల్లా భట్రాజుల సంఘ అభివృద్ధికి సంపూర్ణ సహకార అందించాలని జిల్లా భట్రాజుల సంఘం అధ్యక్షుడు లోలభట్టు శ్రీనివాసరాజు రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరిని కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో సంఘ సభ్యులు ఎంతమంది ఉన్నది, ఏయే సేవా కార్యక్రమాలు చేస్తున్నదీ, కరోనా వంటి సమయంలో సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంపీ పురందేశ్వరికి అధ్యక్షుడు శ్రీనివాసరాజు వివరించారు. సమాజసేవలో సంఘ సభ్యులు చేస్తున్న కృషిని ఎంపీ పురందేశ్వరి అభినందించారు. ఈ సందర్భంగా పురందేశ్వరిని జైశ్రీరామ కండువా కప్పి పుష్పగుచ్ఛం సమర్పించి భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరములు నిండిన సందర్భంలో కేంద్ర ప్రభుత్వం వారు తలపెట్టిన" అజాది కా అమృత్ " మహెూత్సవంలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా భట్రాజుల సంఘం వారు ముద్రించిన అమృత భారతి పుస్తకాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి చల్లగాలి వెంకటరామరాజు, రాజమండ్రి పట్టణ సంఘ అధ్యక్షుడు చిట్టమని వెంకటరాజు, సంయుక్త కార్యదర్శి కార్యభట్టు రవీంద్రరాజు,గౌరవ సలహాదారు భల్లం పరమహంసరాజు, తదితర సభ్యులు ఎంపీ పురందేశ్వరికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్యాపురం బ్యాంకు ప్రాథమిక

# ఓటర్ల జాబితాలు

## బ్యాంకు సెక్రటరీ స్వరాజ్యలక్ష్మి




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:**

ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు పాలకవర్గ ఎన్నికలు వచ్చే నెల 20 న నిర్వహించనున్నందున ప్రాధమిక ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియచేయాలని బ్యాంకు సెక్రటరీ,ముఖ్య కార్యదర్శి కె.స్వరాజ్యలక్ష్మి సభ్యులకు సూచించారు. బ్యాంకు పాలకవర్గం ఎన్నికలు వచ్చే నెల 20 న నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఎన్నికల నోటిఫికేషన్ జారిచేశారన్నారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈనెల 17న (సోమవారం)బ్యాంకు బ్రాంచిల్లో ప్రాధమిక ఓటర్ల జాబితా అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. సదరు ఓటర్ల జాబితాలో మెంబర్లకు ఏమైనా అభ్యంతరాలుఉంటే ఈనెల 24వ తేదీలోగా సంబంధిత బ్రాంచి మేనేజర్ ద్వారా బ్యాంకు సెక్రెటరి,ముఖ్య కార్యదర్శికి లిఖిత పూర్వకంగా సమర్పించాలన్నారు. గడువు లోగా ఏవిధమైన అభ్యంతరాలు రానిపక్షంలో ప్రాధమిక ఓటర్ల జాబితాపై ఎటువంటి అభ్యంతరాలు లేవని భావించి, తుది ఓటర్ల జాబితా ఎన్నికల అధికారికి సమర్పిస్తామని స్వరాజ్యలక్ష్మి వివరించారు.అలాగే అప్పు వాయిదా మీరిన (ఎన్.పి.ఏ) సభ్యుల జాబితాలు కూడా బ్రాంచిల వద్ద ఉన్నాయని సదరు సభ్యులు వాయిదా మీరిన బకాయిలు వడ్డీతో సహా బ్యాంకు వారికి పూర్తిగా చెల్లిస్తేనే సంబంధిత సభ్యుల పేర్లు తుది ఓటర్ల జాబితాలో చేర్చుతారనిస్పష్టంచేశారు.ఈనెల 24 వ తేదీ తర్వాత ఓటర్ల జాబితాపై వచ్చే ఎటువంటి అభ్యంతరాలు స్వీకరించ బడవని పేర్కొన్నారు.ఎన్నికల నోటిఫికేషన్ జూలై 4 వ తేదీన ఎన్నికల అధికారి ప్రకటిస్తారని స్వరాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.

## రెండు సంవత్సరాలుగా నిర్విరామంగా

# కొనసాగుతున్న పౌష్టికాహార పంపిణీ

### ప్రతి నెల 80 మంది అనాధ పేద పిల్లలకు అందజేత

### దాతల సహకారం కావాలని అర్జిస్తున్న బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు

### త్వరలో వృద్ధఆశ్రమం ఏర్పాటు చెయ్యాలని ఆకాంక్ష




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక రాజమహేంద్రవరం గోకవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ కొంతమూరు గ్రామం బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో బ్రైట్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి తాతపూడి జయశ్రీ ఆధ్వర్యంలో హెచ్.ఐ.వి పాజిటివ్ పిల్లలకు ప్రతి నెలలో భాగంగా పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. జయశ్రీ మాట్లాడుతూ పండూరి వెంకట కిరణ్మయి అనాధ పేద పిల్లల పౌష్టికాహార పంపి ణీ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేశారని ఆమె పేర్కొన్నారు. మరింత మంది దాతలు వీరిని స్ఫూర్తిగా చేసుకుని ఈ కార్యక్రమానికి విరాళాలు అందిం చాలని పుట్టినరోజు, పెళ్లిరోజు వేడుకలను తమ కుటుంబ సభ్యులతో బంధువులతో స్నేహితులతో కలిసి విరి మధ్య జరుపుకొని వీరికి సహా యం చేయాలని, అనంతరం ఆమె మాట్లాడుతూ వారిలో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించాలనే ఉద్దేశ ంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తద్వారా ఎయిడ్స్ బారిన పడిన పిల్లలు ఎయిడ్స్ వ్యాధిని కొంత వరకు ఎదుర్కోగలుగుతారని ఆమె అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో సమస్త ప్రతినిధులు సిహెచ్ ప్రదీప్ కుమార్ ఏ ఉదయ్ కిరణ్, మురళి మరియు వై ఆర్ జి చైల్డ్ కేర్ ఫెసిలిటేటర్స్ భారతి, సోమరాజు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ మందేశ్వర (శనీశ్వర) స్వామిని దర్శించుకున్న

# రాజమహేంద్రవరం కమిషనర్



**కొత్తపేట,విశ్వం వాయిస్ న్యూస్:** రాజమహేం ద్రవరం మునిసిపల్ కమీషనర్ కె.దినేష్ కుమార్ ఐఏఎస్. కుటుంబ సమేతంగా శ్రీ పార్వతీ సమేత మందేశ్వర స్వామి వారిని దర్శించికొని యున్నారు. వీరికి దేవస్థాన అర్చకులు, వేదంపండితులు, సిబ్బంది స్వాగతం పలికి వేదమంత్రాల నడుమన దర్శనం గావించి, అనంతరం వేద ఆశీర్వచనం చేసి శ్రీ స్వామి వారి శేషవస్త్రం, చిత్రపటం, ప్రసాదాలను అందజేసియున్నారు అని కార్య నిర్వహణ అధికారిని తెలియజేశారు.

# ఎంపి తంగేళ్ళకు మల్లాడి అభినందనలు



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాకినాడ పార్లమెంట్ సభ్యునిగా ఘన విజయం సాధించిన తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి డా.మల్లాడి రాజేంద్రప్రసాద్ అభినందనలు తెలిపారు. చిన్న వయసులోనే పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికయి రికార్డ్ సృష్టించడమే కాకుండా రాబోవు రోజుల్లో కాకినాడ పార్లమెంటుని అభివృద్ధి పదాన నడిపించి, యువతకు ఆదర్శప్రాయునిగా ఉదయ శ్రీనివాస్ ఉండబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ జనసేన ఇంచార్జ్ బస్వాని నాగబాబు, 16వ డివిజన్ జనసేన ఇంచార్జ్ వరిపిల్లి ప్రసాద్, 19వ డివిజన్ తెలుగుదేశం ఇంచార్జి చింతపల్లి తాతారావు , గంపల సత్యానందం,సంగాని బాలమహేశ్వరరావు, వీరెల్లి ఏసు, మామిడికుదురు ప్రసాద్, పొట్టి పెద్ద బాబు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా ప్రతినిధుల ద్వారా

# వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవచ్చు

### వ్యాపారంలో పరస్పర సహకారంతో విజయం సాధిస్తాం

### రాజమండ్రిలో బిజినెస్ నెట్వర్కింగ్ ఇంటర్నేషనల్ ఛాలెంజర్స్ ప్రతినిధుల సమావేశం






**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** వ్యాపారంలో పరస్పరం సహకరించుకోవడం ద్వారా విజయం సాధించవచ్చునని బీఎన్ఐ (బిజినెస్ నెట్వర్కింగ్ ఇంటర్నేషనల్) ఛాలెంజర్స్ సంస్థ అధ్యక్షులు సురేష్ పేర్కొన్నారు. ఆదివారం రాజమహేంద్ర వరంలా హస్పిన్ హెూటల్లో వివిధ రంగాలకు చెందిన బిజినెస్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు సోషల్ మీడియా ప్రతినిధులుతో సదస్సు నిర్వహించారు.ఈ సంద ర్భంగా అన్ని రంగాలకు చెందిన వ్యాపారులు, ప్రముఖ కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఈ సమస్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ బి ఎన్ ఐ ఛాలెంజర్స్ సమావేశంలో వివిధ రంగాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు. వ్యాపారంలో ఏ విధంగా ప్రచారం నిర్వహించాలి. వ్యాపార అభివృద్ధికి ఒకరికొకరు సహకరించుకోవాలని సూచించారు. వివిధ రంగాలకు చెందిన ప్రతినిధులు ఒకే చోట సమావేశం నిర్వహించి తమకు ఉపయోగపడే మరో రంగంలోని ప్రతి నిధుల ద్వారా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని సూచించారు. వైస్ ప్రెసిడెంట్ రాజా మాట్లా డుతూ బిఎన్ఐ సంస్థ ప్రారంభించి ఐదు సంవత్సరాలు అయినట్లు తెలిపారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో వివిధ రంగాల ప్రతినిధులు తమ వ్యాపారాలకు మరో రంగులోనే ప్రతినిధులు ఎలా ఉపయోగపడతారు అనేది దానిపై దృష్టి సారించి తమ వ్యాపారంలో వారిని వినియోగించుకుని తమ వ్యాపార అభివృద్ధి చేసుకోవాలని కాంక్షించారు. ఈ సంవత్సరం 40 మంది సభ్యులు ఉన్నారని వివ రించారు. ఈ సమావేశంలో వ్యాపారవేత్తలు రాజమండ్రి స్టీల్స్ కట్టకం స్వామి,వెలుమూరి భీమ శంకరరావు, లా హాస్పిన్ ప్రతినిధి సాయి రామ్ కృష్ణ, కృష్ణ స్వామి, పద్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం - అవినీతి రిజిస్ట్రేషన్ కార్యాలయం

## పెట్రేగుతున్న కరెక్షన్ డానులు • బ్రోకర్లు , అధికారులు మిలాఖత్ • ఉన్నతాధికారుల పేర్లతో మామూళ్లు వసూలు




**ఒంగోలు, విశ్వంవాయిస్ :** భూములు, ఆస్తులు కొనుగోలు చేయాలన్న, అమ్ముకోవాలన్నా క్రయ , విక్రయదారులు సంబంధిత సంబంధిత సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వెళ్లాల్సిందే . ప్రతి పనికి ఒక రేటునిర్ణయించారు ఒప్పందం కుదిరింద ఓకే .లేదంటే ఏదో ఒక ఆటంకాలు ఎదురవుతాయి. నిత్యం ఆ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో డబ్బులు పండుగ. జిల్లా రిజిస్టర్ కార్యాలయం , జిల్లా కేంద్రంకి సుమారుగా 150 కిలోమీటర్ల దూరం ఉన్నది . అవినీతి మూడు పువ్వులు ఆరు కాయలుగా విరుజిల్లుతున్నది . అధికారులు దాడులు మాత్రం ఈ కార్యాలయం మీద జరగవని ఆ కార్యాలయ సిబ్బంది చెప్పటం గమనార్హం. బహిరంగంగా చెబుతున్నారు. ఎందుకు జరగవు అంటే ఆ శాఖ అధికారులకు నెలకు రెండు లక్షల రూపాయలు లంచాల రూపంలో అందజేస్తున్నాను కాబట్టి ఈ కార్యాలయం వైపు అడుగు కూడా పెట్టరని బహిరంగంగా చెప్పటం గమనార్హం. గిద్దలూరు సబ్ రిజిస్టర్ రోజు వారి లంచాల రూపంలో వచ్చే నగదు సుమారుగా లక్ష రూపాయలు నుండి రెండు లక్షల రూపాయలు వరకు వసూళ్లు చేస్తున్నాడని కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది బహిరంగంగా చెప్పు కొంటున్నారు. జిల్లా అధికారులు, రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయం పేరుతో బహిరంగంగా నగదు వసూలు చేస్తూ కార్యాలయానికి వచ్చే క్రయవిక్రయదారులను ముక్కు పిండిలా వసూలు చేస్తున్నారు . సర్కారు ఖజానాకు తూట్లు పొడిచి అక్రమార్జునే ధ్యేయంగా లక్షల రూపాయలు దండుకోవటం ఆయనకు పుట్టుకతో వచ్చిన విద్య. సాధారణంగా ప్రభుత్వ కార్యాలయాలు ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నడుస్తాయి. కానీ గిద్దలూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం రాత్రి 10 గంటల వరకు పనిచేస్తున్నాయంటే ఆ కార్యాలయంలో పనిచేసే ఆ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది మామూలు కోసం ఎంత కష్టపడుతున్నాడో పాపం. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది గమనార్హం. ఇంచార్జ్ సబ్ రిజిస్టర్‌గా పనిచేసినప్పుడు అవినీతికి అడ్డంగా మారాడని చెప్పుకోవడం విశేషం. గతంలో వివిధ ప్రాంతాల్లో పని చేసినప్పుడు కూడా ఎన్నో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నాడు. నామీద ఫిర్యాదులు చేస్తే పట్టించుకునే దాఖలు లేవని చెప్పు కుంటున్నారు. నామీద నాపై అధికారులకు మీరు ఎన్ని ఫిర్యాదులు చేసినా నన్ను ఏమి చేయలేరు. నేను ప్రతి నెల చివరి రోజుకు లంచాల రూపంలో నగదు అందజేస్తున్నట్లు కార్యాలయంలో బహిరంగంగా చెపుతాడు. ఆ శాఖ అధికారులకు మాత్రం అందరూ కంటే ఎక్కువ నగదు మొట్ట చెబుతాను కాబట్టి నా కార్యాలయం జోలికి ఎవరు రారు. సబ్ రిజిస్టర్‌గా బాధ్యత చేపట్టినప్పుడు నుండి క్రయవిక్రయలు డాక్యుమెంట్లను పరిశీలించినట్లయితే ఎన్నో అక్రమాలు వెలుగులోకి వస్తాయని ప్రజలు బహిరంగంగా కార్యాలయం బయట చెప్పుకోవడం గమనార్హం. అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆ కార్యాలయం మీద మెరుపు దాడులు చేసినట్లయితే ప్రభుత్వ ఖజానాకు ఎంత గండి కొట్టినాడు వెలుగులోకి వస్తుంది. అతని ఆస్తుల మీద కూడా దృష్టి కేంద్రీకరించాలని ప్రజలు ఈ అవినీతి సబ్ రిజిస్టర్ మీద చర్యలు చేపడతారా ! మామూలు మత్తులో మునిగి తేలుతూ విచారణ పేరుతో మామూలు మత్తులో మునిగితేలుతారా అని ప్రజలు వాపోతున్నారు. గిద్దలూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరిగే అవినీతి అక్రమాల మీద విశ్వం వాయిస్ ప్రతినిధి వివరణ కోరగా నేను ఇంచార్జి బాధ్యతలు చేపట్టినాను అలాంటివి ఏమైనా నా దృష్టికి వచ్చిన ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ భూములను రిజిస్ట్రేషన్ రద్దు చేయడానికి సిఫారసు చేస్తానన్నారు. ఈ కార్యాలయంలో ఎలాంటి అవినీతికి పాల్పడకుండా తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

# ఆదివారం సెలవు దినంను రద్దు చేసి "గురువారం" సెలవు దినంగా ప్రకటించండి

- ఆదివారం భారతీయుల పవిత్ర దినంగా చట్టం చేయండి - మేడా సూచన
- భారతీయులకు మేలు చేసే పనులను కొనసాగించండి. చెడు చేసే పనులను రద్దు చేయండి.
- మత వివాదాలకు దారి తీసే విధంగా సెలవు రోజును ఎంపిక చేయకండి

- మేడా శ్రీనివాస్ సూచన

**అమ్మరతి / హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్:**
మోదీ పాలన ఆంధ్రప్రదేశ్ – తెలంగాణా రాష్ట్రాలకు పెను ప్రమాదం, భారతదేశ ఆర్ధిక వ్యవస్థకు తీవ్ర నష్టం వుందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్తాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ హెచ్చిరించారు . భారతదేశంలో అత్యంత శక్తి వంతమైన దైవ శక్తి వుందని , సింధూ సనాతన ధర్మం యొక్క గొప్పతనం ప్రపంచం మొత్తానికి ప్రకృతి శక్తి ఒక విధంగా ఉంటే , భారతదేశంలో గల ప్రకృతి శక్తి ఒక రకమైన అతీత శక్తి వుంటుందని, ఆ నిజాన్ని బ్రిటిష్ మేధావులు గ్రహించారని , ప్రత్యేకంగా ఆదివారం నాడు భారతీయులపై సూర్య కిరణాలలో గల ఒక రకమైన సూర్య సౌర శక్తి ప్రవహించటం తద్వారా భారతీయులకు మంచి మేధస్సు ,ధైర్య సాహసాలు , ఆధ్యాత్మిక శక్తి ,మెరుగైన ఆరోగ్యం మెండుగా లభిస్తున్నాయని బ్రిటిషర్స్ గమనించి భారతీయులకు ఆదివారం నాడు సెలవు దినంగా ప్రకటించి వ్యసనాలకు బానిసలుగా మార్చారని , ప్రకృతికి హాని చేసే అల్యూమినియం లోహ గనులను త్రవ్వించి పర్యావరణానికి ముందుగా తూట్లు పొడిచారని , కాలక్రమంగా అల్యూమినియం పాత్రలను భారతీయులకు ఉచితంగా ఇచ్చి భారతీయుల ఆరోగ్యాలను పాడు చేసారని , త్నెరు (టీ) ని కూడా ఉచితంగా సరఫరా చేస్తు భారతీయుల ఆరోగ్యాలు మత్తుకు అలవాటు పడి మన దేశస్తులు ఆరోగ్యాలు పాడైపోవటానికి కుట్ర పూరితంగా కారకులయ్యారు . బ్రిటిష్ కుట్రలు గమనించలేని భారతీయులు కుత్రిమంగా అలవాటు పడిన వ్యసనాలకు , ఒక రకమైన మత్తుకు ఒరిగి పోయి భారయుల్లో పుట్టుకతో లభించిన అత్యంత గొప్ప శక్తిని కోల్పోయారని ఆయన ఆవేదన చెందారు ఆదివారం రోజు ను భారతదేశం అంత ఒక పవిత్ర దినంగా అమలయ్యే విధంగా



జాతీయ సెలవును ప్రకటించాలని ,అందుకు ఒక చట్టాన్ని రూపొందించాలని , ఆదివారం నాడు ప్రకృతి నుండి విడుదలయ్యే కొన్ని కిరణాలకు భారతదేశ గడ్డ పై జన్మించిన పుట్టుకకు అంతు పట్టని శక్తి జన్మతః వుంటుందని, అందుకే ఆరోజును బ్రిటిషర్స్ మద్యం, మాంసాలు, ఇతర దైవ ఆగ్రహానికి గురైయ్యే వ్యాసనాలు కు భారతీయులను బానిసలుగా మార్చి మన పవిత్ర ఖర్మ భూమిని కలుషితం చేసారని , బ్రిటిష్ వారు భారతీయులపై అమలు చేసే ప్రతి కుట్రకు ఆనాడు గాంధీ, నెహ్రూల సహాయ సహకారాలు ఉన్నాయనటంలో ఏ మాత్రం సందేహం లేదని , బ్రిటిష్ వారు భారతీయులకు , భారతదేశానికి చేసిన ప్రతి పాపం లోను గాంధీ, నెహ్రూలకు పాపపు భాగంలో వాటా వుందని , వారు చేసిన పాపాలు నేడు భారతీయులను శాపంగా వెంటాడుతున్నాయని , వీరి కారణంగా సుమారు 10 దశాబ్దలు పాటు జీవితాలు సర్వ నాశనం అయిపోయాయని , వాస్తవ చరిత్రకు నిప్పు పెట్టి ఆస్థానంలో చరిత్ర హీనుల చరిత్రను బాల్యం నుండి బుర్రల ల్లోకి ఎక్కిస్తు భారతదేశానికి తీవ్ర మైన ద్రోహం చేసారని ఆయన తీవ్ర మనస్థాపం చెందారు.మోదీ పాలన ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల అభివృద్ధికి ఎంతగానో ప్రమాదం అని , రెండు తెలుగు రాష్ట్రాలలో గల సంపదను దోచుకోవటానికే మోదీ సర్కార్ దృష్టి సారిస్తుందని , కార్పొరేట్లకు, గుజరాతి లకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా సంపదను , మేధస్సును దోచి పెట్టాదానికే మోదీ సర్కార్ నిరంతరం పని చేస్తుందని , వ్యూహత్మకంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో పాలకులకు ఆర్ధిక కుంభ కోణాలకు మార్గం చూపించేది మోదీ సర్కారే నని , మన పాలకులు నోరేత్త కుండా గుంజిలు తీయించేది మోదీ సర్కారే నని , యావత్ భారతదేశ ఆర్ధిక సంపదను ఆర్ధిక నేరగాళ్లకు , కార్పొరేట్ నేరగాళ్ళ కు దారదత్తం చేస్తు సొంత రాజకీయ ప్రయోజనాలను పొందటమే మోదీ రాజకీయ చాతుర్యం అని , మోదీని త్వరగా భారతీయులు సాగనంపక పోతే భారత్ కు అత్యంత ప్రమాదం వుందని భారతీయులు గ్రహించి ప్రత్యామ్నాయ రాజకీయ శక్తులను ప్రోత్సహించాలని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

**సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ అధ్యక్షత వహించారు :** ఈ సమావేశంలో అర్పిసి సెక్యూలర్స్ సర్వశ్రీ సిమ్మా దుర్గారావు , ఎం డి హుస్సేన్ , దూడ్డే సురేష్, వర్ధనపు శరత్ కుమార్, సుంకర వెంకట భాస్కర రంగారావు , గుడ్ల సాయి దుర్గా ప్రసాద్, బసా సోనియా, శీరపు నాగేశ్వరి , ఖండవల్లి వీర్రాజు, ఖండవల్లి శ్రీనివాసరావు , కారుమూరి యుగంధర్ , వట్టి శ్రీనివాసరావు మాసా సుభద్ర, మాసా అప్పాయమ్మ , మాసా రత్న కుమారి, నాగూరు అన్నపూర్ణ, మాసా ప్రమీల, నాగూరు బాను , నాగూరు అన్నపూర్ణ, మాసా నూకరాజు, లంక వీర వెంకట సత్యనారాయణ, అడపా శేషగిరి, అడపా దేవుడు,మండవల్లి సూరిబాబు,మండవల్లి వెంకటేశ్వరరావు, పి.దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

## మరోసారి మానవత్వం చాటుకున్న కడాలి నాగరాజు

- అభినందిస్తున్న పట్టణ ప్రముఖులు,నాయకులు





**భద్రాచలం , విశ్వం వాయిస్ న్యూస్ :**
మరోసారి సమాజ సేవకుడు కడాలి నాగరాజు మానవత్వం చాటుకున్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానానికి దగ్గరలో ఉన్న శివాలయం వద్ద బిక్షాటన చేసుకుని జీవిస్తున్న ఒక వృద్ధుడు నాలుగు రోజుల క్రితం కాలుజారి మెట్ల మీద నుంచి పడిపోవడం వల్ల నడుము కింద భాగాన ఎముక విరిగింది, నడవలేని పరిస్థితిలో భిక్షాటన చేసుకునే స్థలంలో కూలబడి వుండగా సోమవారం ఉదయం గమనించిన కుసుమ హరినాథ్ బాబా దేవస్థానం అర్చకులు నరసింహమూర్తి వెంటనే సమాజ సేవకుడు కడాలి నాగరాజుకి ఫోన్ చేసి విషయం చెప్పడం జరిగింది. వెను వెంటనే స్పందించిన నాగరాజు అక్కడికి చేరుకొని వృద్ధున్ని పరామర్శించి పరిస్థితి అడిగి తెలుసుకుని వెంటనే 108 కి ఫోన్ చేసి , 108 సహాయంతో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్య పరీక్షలు చేయించగా , వైద్యులు తనకు సిమెంట్ కట్టు వేయాలని 45 రోజులు పాటు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స చేయించుకోవాలని సూచించగా , తమ ఆసుపత్రిలోనే వృద్ధునికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను సమాజ సేవకుడు కడాలి నాగరాజు కోరారు.

## కేంద్ర సహాయ మంత్రిని ఎమ్మెల్యేలను కలిసిన నల్లా పవన్




**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :**
కేంద్ర భారీ పరిశ్రమలు,ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ని, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి ఆంజనేయులు ను భీమవరం శ్రీనివాస వర్మ నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి ప్రధాని మోడీ బుక్ బహుకరించిన బిజిపి నాయకులు నల్లా పవన్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా మంత్రి సుభాష్ జన్మదిన వేడుకలు

ముఖ్యధితిగా జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిచేట్టి చంద్రశేఖర్,యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్,పల్లంరాజు తదితరులు
జెండా పట్టుకునే వారే లేరన్నారు ఇప్పుడు గెలిచాం రాబోయే రోజులలో వైసీపీ జెండా మోసే వారే లేకుండా చేస్తాం
గత వైసీపీ నాయకులు పై సుభాష్ స్టైల్ అవినీతి ఆరోపణలు నియోజకవర్గంలో గంజాయి అమ్మకాలు పై ఆరోపణలు
ఎలాంటి వారైనా చట్టప్రకారం చర్యలుంటాయి







**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :**
నియోజకవర్గం కార్మిక శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. రామ చంద్రాపురం ఏరియా ఆసుపత్రి ఆవరణలో సోమవారం నారా లోకేష్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు చంద్రు వీర్రాజు చౌదరి ఆధ్వర్యంలో మంత్రి సుభాష్ చేతుల మీదుగా సుమారు 2000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.వాసంశెట్టి సుభాష్ గజమాలతో సత్కరించి కేక్ కటింగ్ చేయించి స్వీట్లు పళ్ళు పంచారు.ఈ సందర్భంగా వీర్రాజు చౌదరి మాట్లాడుతూ సుభాష్ పుట్టినరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు.భవిష్యత్తులో రామ చంద్రపురం నియోజకవర్గం ఆదర్శ నియోజకవర్గంగా సుభాష్ తీర్చిదిద్దుతారని అన్నారు పేద ప్రజలు కష్టాలు తెలిసిన సుభాష్ కి చంద్రబాబు నాయుడు కార్మిక శాఖ కేటాయించి నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.నారా లోకేష్ కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మురార్జీ,కొల్లి హనుమంతరావు,అంగర కృష్ణ వీరవల్లి గణపతి సిద్ధాంతి,దాసరి బాబులు, అంగర శ్రీనివాస్,అత్తిలి వెంకటరమణ,చల్లంగి వెదురుల్లయ్య,కోట తాతబ్బాయి,నక్క శ్రీనివాస్,మాతా శేషారావు పాల్గొన్నారు.ఎన్నికలు ప్రచారంలో భాగంగా ద్రాక్షారామ శబాష్ పేట వెళ్ళినపుడు పుట్టుక తో దివ్యంగులగా ఉన్న ఇద్దరు పిల్లలను చూసి చలించి పోయిన వాసంశెట్టి సుభాష్ మానవత్వంతో వారికి అండగా ఉండాలనే తపనతో నా ప్రతి పుట్టిన రోజు నాడు లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేస్తాను అని మాట ఇచ్చారు.అమాట నిలబెట్టు కుంటూ రామచంద్రపురం కూటమి అభ్యర్థిగా గెలిచి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి ఓదాలో తన మొదటి పుట్టినరోజు రోజు సందర్భంగా టీడీపీ, జనసేన,బీజేపీ నాయకులు,కార్యకర్తలు సమక్షంలో సుభాష్ లక్ష రూపాయలు అందచేశారు.ఇది శుభతరుణం అని ఇలాంటివి అనేక కార్యక్రమాలు భవిష్యత్తులో జరుగుతాయి అని అన్నారు. అనంతరం ద్రాక్షారామలో బొబ్బి కళ్యాణ్ మండపంలో నియోజకవర్గంలో ఉన్న టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఆధ్వర్యంలో కార్మిక శాఖ మంత్రి మంత్రి ఓదాలో మొట్టమొదటి పుట్టినరోజు వేడుకలు నాయకులు,కార్యకర్తలు,అభిమానులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యధితిగా రామచంద్రపురం జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్,పల్లంరాజు పాలొగొన్నారు.ఈసందర్భంగా భారి బహిరంగ సభ ఏర్పాటు చేసి కేక్ కటింగ్ తో పాటు భారి అన్నదానం కార్యక్రమం చేసారు. ఈసభను ఉదేశించి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గా గెలిపించి నాకు మంత్రి పదవి ఓదాలో మొట్ట మొదటి పుట్టినరోజు ఇంతమంది సమక్షంలో జరుపుకోవడం నా జీవితంలో మరచిపోలేని రోజు అని అన్నారు.నాకోసం కష్టపడిన వారందరికీ పేరు పేరున పాదాభివందనాలు తెలియ జేసారు.తెలియజేస్తూ కూటమి అభ్యర్థిగా గెలిచిన నేను నియోజకవర్గం ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని భరోసా ఇస్తూ గత ప్రభుత్వంలో పనిచేసిన నాయకులు పలు అంశాలలో అవినీతి జరిగిందని,అలానే గత ప్రభుత్వంలో మంత్రి అయిన వేణు గోపాలకృష్ణ పై విమర్శలు గుప్పించారు.సుమారు నియోజకవర్గంలో 100 ఏకారుల భూముల విష్యంలో అవినీతి జరిగిందని తిందర్లోనే అవి బయటకు తెచ్చి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే రాజసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ పై వ్యంగస్త్రాలుతో స్పందించి బోస్ కి క్రమశిక్షణ వున్న ఆయన తన కార్యకర్తలుకు క్రమశిక్షణ నేర్పలేదన్నారు.వైసీపీ కార్యకర్తలుకు క్రమశిక్షణ ఏంటో నేర్పిస్తానని అన్నారు.ఇక వైసీపీ ఎమ్మెల్సి గా వున్న తోట త్రిమూర్తులు మీద కూడా సుభాష్ తన స్టైల్ లో మాట్లాడుతూ భూములు 99 సంవత్సరాలు లీజుకు తీసుకొని కంప్లెక్సు కట్టుకొని వ్యాపారాలు చేసుకుంటున్నారని,ఇలా సంవత్సరాలు తరబడి లిజికు భూములు ఇక నుండి జరగవని అలాంటి వాటిపై విచారణ చేస్తాంమన్నారు.రామచంద్రపురం నియోజకవర్గంలో గంజాయి అమ్మే వాళ్ళు వున్నారని వాళ్ళని ఎట్టిపరిస్థిలో వదిలే ప్రసక్తి లేదని గంజాయి లేని నియోజకవర్గంగా చేస్తానని అన్నారు.

## ఈనెల 19న ఉపముఖ్యమంత్రిగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరణ



**ఏపీ,విశ్వంవాయిస్ న్యూస్ :**
ఏపీ ఉప ముఖ్యమంత్రిగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఈ నెల 19వ తేదీన బాధ్యతలు స్వీకరించనున్నారు. పవన్‌కు గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అడవులు, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖలు కేటాయించిన సంగతి తెలిసిందే. ఇటీవల ఎన్నికల్లో పవన్ కల్యాణ్ పిఠాపురం అసెంబ్లీ స్థానం నుంచి జయకేతనం ఎగురవేశారు. సెక్రటేరియట్‌లో పవన్ కల్యాణ్‌కు సెకండ్ బ్లాక్ 212 రూం కేటాయించినట్టు సమాచారం. పవన్ ఛాంబర్, పేషీ, వ్యక్తిగత సిబ్బంది కోసం మూడు రూంలు కేటాయించినట్లు తెలిసింది. పవన్‌కు కేటాయించే అవకాశం ఉన్న పేషీలో అందుబాటులో రెండు యాంటీ రూంలు ఉన్నట్లు సమాచారం. పవన్ పేషీలో ఓ మీటింగ్ హాల్, ఓ ప్యాంట్రీ ఉండనుంది. అధికారిక సమీక్షలకు.. సమావేశాలకు అనువుగా పవన్ పేషీ ఉండనుంది. పవన్ కల్యాణ్ పేషీ పక్కనే నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ పేషీలు ఉండనున్నట్లు తెలుస్తోంది.తమ ముగ్గురికి ఒకే చోట పేషీలు ఇవ్వాలని జీఏడీని జనసేన కోరింది.

## ఎమ్మెల్యే ఆనందరావును సత్కరించిన ఛాంబర్ సభ్యులు

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం. సార్వత్రిక ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావును ది.అసోసియేషన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో సభ్యులు సోమవారం ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఛాంబర్ కార్యదర్శి యెండూరి నాగబాబు, ఆర్. వి నాయుడు, తిక్కిరెడ్డి రాంబాబు, కుప్పాల రామకృష్ణ,చప్పా నాగేశ్వరరావు, అడపా వెంకటేశ్వరరావు, రమణాతి రవి తదితరులు పాల్గొన్నారు.



## వెంకట్ పొలమూరికి శ్రీ శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



**అంబాజీపేట,విశ్వం వాయిస్ న్యూస్:**
సామాజిక సహజ కవి వెంకట్ పొలమూరి కు శ్రీ శ్రీ కళావేదిక 135వ జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మాచవరం గ్రామపంచాయతీకి చెందిన ( జయంతి నగర్ ) వెంకట్ పొలమూరి కు ఘనంగా సన్మానం చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.తిరుపతి జిల్లా శాఖ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియంలో ఈ కార్యక్రమం జరిగినట్లు పొలమురి వెంకట్ తెలిపారు. స్వచ్ఛమైన , సరళమైన అర్థమయ్యే రీతిలో వాడుక భాషను తన కవితల రూపంతో అందిస్తూ సహజ కవిగా పేరు ప్రఖ్యాతులతో ప్రసిద్ధిగాంచారు. ఈ సందర్భంగా కవితల ద్వారా యువతను ఎప్పటికప్పుడు వెంకట్ పొలమూరి మద్యపానం, ధూమపానం, గంజాయి సేవిస్తే ఇల్లు , ఒళ్ళు గుల్ల అవుతుందనే సమాజ శ్రేయస్సు కోసం, యువత మార్పు కోసం కవితల ద్వారా సమాజాన్ని చైతన్య పరుస్తూ, యువతకు హితోపదేశం చేస్తున్నందుకు ఈ సత్కారం లభించిందని వెంకట్ పొలమూరి తెలిపారు.

## అమలాపురంలో బక్రీద్ పండుగ వేడుకలు

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :**
అమలాపురం మొల్ల ముస్తఫా మసీదులో బక్రీద్ సందర్భంగా సోమవారం ఇమామ్ మొహమ్మద్ రాజా ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. అనంతరం ఈద్ ఉల్ హద నమాజులు అనంతరం ఒకరినొకరు ఆ లింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. అమీర్ ,ఆజమ్, మొహిద్దిన్, వలీ, జిఎం ఖాన్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్.డి.ఏ. విజయానికి జ్యోతుల బృందం కృతజ్ఞతా పర్యటన



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**

2024 సార్వత్రిక ఎన్నికల్లో అటు కేంద్రంలోను, ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ భారతీయ జనతా పార్టీ, తెలుగు దేశం, జనసేన (ఎన్.డి.ఎ.) కూటమికి భారీ విజయాన్ని బహుమతిగా అందించిన ప్రజల రుణాన్ని తీర్చుకునేందుకు కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం జనసేన తొట్ట తొలిగా కృతజ్ఞతా పర్యటనకు శ్రీకారం చుట్టింది. ఏ ప్రజలు, ఓటర్లు అయితే ఎన్నికల్లో విజయాన్ని కట్టబెట్టారో అదే ప్రజా సమూహాల మధ్య విజేత పార్టీల నాయకులు, పార్టీ శ్రేణులు కృతజ్ఞత పర్యటన పేరుతో విజయ యాత్రలను నిర్వహించడం రాజకీయ ఆనవాయితీ లేదా సాంప్రదాయంగా వస్తున్న విషయం ప్రజలకు తెలిసిందే. ఇటువంటి సత్సంప్రదాయాలను తు.చ. తప్పకుండా పాటించడంలో కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి, చేబ్రోలులోని సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జ్యోతుల శ్రీనివాస్ ఎప్పుడూ ఓ అడుగు ముందే ఉంటారు. నిత్యం ప్రజాహిత కార్యక్రమాల్లో ఆయన తలమునకలై ఉండటాన్ని ఆయన సహధర్మచారిణి గంగాభవాని కూడా ఆయన్ని వెన్ను తట్టి ప్రోత్సహిస్తూ ఉంటారు. ఈ క్రమంలో జనసేన పార్టీ నుంచి కాకినాడ ఎంపీగా తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, పిఠాపురం శాసనసభ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కల్యాణ్ భారీ ఆధిక్యంతో ఘన విజయాన్ని కైవసం చేసుకున్న నేపధ్యంలో అంతటి చారిత్రాత్మక తీర్పు నిచ్చిన ప్రజలకు పార్టీ తరఫున నేరుగా కృతజ్ఞతలు తెలుపుకునేందుకు జిల్లా పార్టీ కార్యదర్శిగా భాధ్యత వహిస్తూ తాను ఎన్నికల పోల్ మేనేజ్మెంట్ కు నేతృత్వం వహించిన తన సొంత గొల్లప్రోలు మండలం నుంచే శ్రీనివాస్ ఈ కృతజ్ఞత పర్యటనను ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఆరంభించారు. దుర్గాడ గ్రామంలో జనసేన నాయకులు, జనసేన కార్యకర్తలు, జన సైనికులను వెంటబెట్టుకుని ముందుగా గ్రామంలోని శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి టశివాలయంఊని దర్శనం చేసుకున్నారు. గ్రామ ప్రజల వద్దకు వెళ్ళి పేరు పేరునా పలకరించి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పిఠాపురం శాసన సభ్యులుగా పోటీ చేసిన కొణెదల పవన్ కళ్యాణ్ కి, కాకినాడ పార్లమెంటరీ నియోజవర్గం సభ్యునిగా పోటీ చేసిన తంగెళ్ళ ఉదయ శ్రీనివాసులకు గాజు గ్లాసు గుర్తుపై అమూల్యమైన ఓట్లను వేసి కూటమిలో జనసేన గెలుపునకు తోడ్పడ్డారని జ్యోతుల శ్రీనివాసు అభినందించారు. మన దుర్గాడ గ్రామం నుండి పవన్ కళ్యాణ్ కి, ఉదయ్ శ్రీనివాసుకు జనసేన పార్టీకి 5,200 ఓట్లు ఆధిక్యతను ఇచ్చారు. గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో గల శివాలయం వద్ద నుంచి పాదయాత్ర మొదలుకొని ప్రతీ రామాలయం, దేవాలయాలు, మసీదు, చర్చిల వద్ద దైవ దర్శించుకుంటూ రోడ్డు మార్గంలో కృతజ్ఞత పర్యటన పాదయాత్ర చేసారు. సుమారు 1,500 మందితో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కొమ్మూరి కృష్ణ, గాది చంద్రరావు, మేడిబోయిన సత్యనారాయణ, వెలుగుల సతీష్, వెలుగుల లక్ష్మణ్, శాఖ సురేష్, గొల్లపల్లి శ్రీను, మొగిలి శ్రీను, గొల్లపల్లి శివ, యండపల్లి నరేష్, బండి శివ, వట్టూరి శ్రీను, ఇంటి వీరబాబు, కొలా రమణ, శాఖ నాగేశ్వరరావు, జ్యోతుల సీతారాంబాబు, కీర్తి చిన్నా, సఖినాల రాంబాబు, ఆకుల వీరబాబు, పోలం త్రిమూర్తులు, కాపారపు పూసలు, మేడిబోయిన శ్రీను, చేశెట్టి భద్రం, మంతెన గణేష్, అయినవిల్లి శ్రీను, సాదనాల చంటిరాము, జ్యోతుల వాసు, అయినవిల్లి అప్పారావు, జీలకర్ర భాను, ములగపాటి ప్రకాష్, శివకోటి రమణ, దడాల రాజబాబు, విప్పర్తి శ్రీను పాల్గొన్నారు.

## ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు
## అత్యదిక ప్రాదాన్యత ఇవ్వండి

**పంచాయతి అధికారులు కార్యదర్శులకుఎమ్మెల్యే బత్తుల ఆదేశం**



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ :**

తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలోని పంచాయతి కార్యదర్శులతో ఎమ్మెల్యే బత్తుల సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సీతానగరం ఎంపిడిఓ కృష్ణ ప్రసాద్, ఇఓపిఆర్ డి కేవివిఎస్ మూర్తి మండలంలోని పలు గ్రామాల్లోని పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ గ్రామాల్లో రోడ్ల మీద ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన చెత్త వేసే షెడ్లను సక్రమంగా వినియోగించుకోకపోవడం వలన రోడ్ల మీద చెత తయారుచేసి తనకు ఇవ్వాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కీలకమైన తాగునీటి సరఫరా విషయంలో పంచాయతి కార్యదర్శుల పాత్ర అత్యంత కీలకమన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు ఏ విధమైన లోటుపాట్లు లేకుండా సురక్షితమైన తాగునీటిని అందించాలని ఆదేశించారు ప్రజారోగ్య విషయంలో ఏ విధమైన లోటుపాట్లు సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని అన్నారు ఈ సమావేశంలో సీతానగరం మండలానికి చెందిన పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో
## విద్యా ప్రమాణాలను పెంచాలి

**రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ**




**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**

సామాన్య మధ్యతరగతి వర్గాల ప్రజలకు ప్రభుత్వ విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో ఏ విధమైన సమస్యలు లేకుండా చూడాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆదేశించారు. ఆదివారం తన కార్యాలయంలో సీతానగరం మండలానికి సంబంధించి ఏఈఓ ముత్యాలు, ఇతర అధికారులతో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సమీక్ష నిర్వహించారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం ఉన్న సమస్యలు, ఉపాధ్యాయుల కొరత, మౌలిక సదుపాయాలు తదితర వివరాలను అధికారులు ఎమ్మెల్యే బత్తులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యా ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న వివిధ విద్యా సంబందమైన సంక్షేమ పథకాలను సమీక్షించారు. సీతానగరం మండలంలోని పాఠశాలల నిర్మాణం, ప్రగతిని ఎమ్మెల్యే బత్తుల సమీక్షించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన పెండింగ్ బిల్లుల సమస్యను పరిష్కరిస్తానని, బిల్లులకు సంబంధించి నివేదికను తనకు అందించాలని అన్నారు.వీటితో పాటు వ్యవసాయం, ఉద్యానవన శాఖ,హౌసింగ్, తదితర శాఖల అధికారులతో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సమీక్ష నిర్వహించి క్షేత్రస్తాయిలో ఉన్న సమస్యలు, పెండింగ్ బిల్లులు , పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనుల గురించి తెలుసుకున్నారు.

## స్థలాలు కొనుగోలు విషయంలో పెద్ద అవినీతికి తెర తీశారు మాజీ వైసీపీ ఎమ్ ఏల్ ఏ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి

**సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆరోపణ**



**కాకినాడ :విశ్వం వాయిస్ న్యూస్ :**

కాకినాడ జిల్లా కొమరగిరి లో పేదలకు ఇచ్చిన జగన్న లే అవుట్ పరిశీలించిన.. ఎమ్ ఏల్ ఏ కొండబాబు.. మరియు ఇతర నాయకులు.. హౌసింగ్ బోర్డు అధికారులు హాజరైయ్యారు.కొమరగిరి ఇళ్ల స్థలాల పై న్యాయ విచారణ కు కోరనున్నట్లు కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తెలియజేశారు. . కొమరగిరి లేఅవుట్ లో ఎదుర్కొంటున్న సమస్యలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొండబాబు మీడియాతో మాట్లాడుతూ కొమరగిరి ఇళ్ల స్థలాల విషయంలో అవకతవకలు జరిగాయని వాటిపై విచారణ చేయిస్తానని కొండబాబు స్పష్టం చేశారు.వైసీపీ ప్రభుత్వం హయాంలో కాకినాడ నగరానికి 16 కిలోమీటర్లు దూరం లో కొమరగిరి గ్రామంలో సుమారు 350 ఎకరాల్లో పేదల కోసం లే అవుట్ వేశారు .ఇక్కడ 16500 పట్టాలు ఇవ్వగా..ఇందులో 8000 మంది పునాదులు వేశారు.మిగిలిన . 8000 మంది కనీసంపునాదులువెయ్యలేదు.. ఇక్కడ కేవలం 250 మంది మాత్రమే ఇల్లు నిర్మాణం చేసారు. మా ప్రభుత్వం హయాంలో టిడ్కో ఇల్లు నిర్మించి ఉన్నా అవి పేదవాళ్ళకు ఇవ్వలేదు సాగరమాల ప్రాజెక్ట్ కోసం ఎకరం పొలం 20 లక్షలకు కొనుగోలు చేస్తే.. ఇక్కడ అదే పొలాలను ద్వారంపూడి 45 లక్షలు చొప్పున కొనుగోలు చేసి వేల కోట్లు కాజేసాడు. కనీస మౌలిక సదుపాయాలు కూడ ఏర్పాటు చెయ్యలేదు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి.. ఆయన పరిపాలన కన్నా.. తెలుగుదేశం నాయకులు. జనసేన నాయకుల పైన కేసులు పెట్టించడం.. బూతులు తిట్టడం తప్పా పరిపాలన చెయ్యలేదు .ఇక్కడ జరిగిన అవినీతి పైన నివేదికను.. మా అదిష్టానానికి ఇస్తాము... కాజేసిన డబ్బులు పైసా తో సహా వసూలు చేస్తాము అన్నారు.

## దాతృత్వం చాటుకున్న పరివర్తన యశోద ఫౌండేషన్

- పక్షవాతంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న యశోదకు సాయం
- మానవత్వం ఉన్న ప్రతీఒక్కరు యశోదను ఆదుకోవాలని విజ్ఞప్తి



**భద్రాచలం , విశ్వం వాయిస్ న్యూస్ :**

పట్టణంలోని స్థానిక కొర్రాజులగుట్ట ప్రాంతంలో నివసిస్తున్న యశోదకు గత ఎనిమిది నెలల క్రితం పక్షవాతం రావడంతో కట్టుకున్న భర్త పట్టించుకోక వదిలేసి వెళ్లిపోవడంతో తినడానికి తిండి లేక అనేక ఇబ్బందులు పడుతున్న క్రమంలో యశోద దీనస్థితిని తెలుసుకొని రాజుపేట కాలనీ వాసి అప్పన దాసుబాబు , పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి అధ్యక్షులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు చలించి మానవతా దృక్పథంతో సోమవారం బియ్యం , నిత్యవసర సరుకుల నిమిత్తం రూ.3 వేలు ఆర్థిక సహకారం అందించి దాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి అధ్యక్షులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు , అప్పన దాసుబాబు మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని యశోద కట్టుకున్న భర్త కూడా కాళ్ళు చేతులు పని చేయకపోవడంతో వదిలేసిపోవడం వలన తినడానికి తిండి లేక బాలింత కావడంతో పిల్లగాడికి పాలు ఇవ్వలేక చుట్టుపక్కల వాళ్ళు పెట్టే అన్నం కోసం ఎదురు చూడడం మమ్ములను కలచి వేసిందన్నారు. భద్రాచల పట్టణంలో మానవత్వం ఉన్న ప్రతీఒక్కరు యశోదకు తమవంతు ఆర్థిక , వైద్య సహకారం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి సభ్యులు మారం ఈశ్వరరెడ్డి , లంకా యుగేందర్ , కొమ్మగిరి నిహాల్ , ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజా పెరియర్ , ఎమ్మార్పీఎస్ నాయకులు కారుమంచి సతీష్ మాదిగ , మహాజన మహిళా సమైక్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు మేకల లత , జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క , ఉపాధ్యక్షురాలు కుంచర్ల కుమారి , కార్యదర్శి కొప్పుల నాగమణి మాదిగ , ఇల్లందుల హేమలత , చిప్పనపల్లి సమత తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని బాధితులకు
## జనసేన రూ. 10,000 ఆర్థిక సహాయం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలోని ప్రజానీకానికి ఏ ప్రమాదం, ఆపద, ఇబ్బంది సంభవించినా మేము ఉన్నాము అంటూ వెంటనే వచ్చి బాధితులను పరామర్శించి, వారిని ఇతోధికంగా నగదు, వస్తు రూపేణా ఆదుకుంటున్న పార్టీ ఏదైనా ఉందా అంటే అది ఒకే ఒకటి జనసేన పార్టీ. ఈ క్రమంలో గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామంలో ఓ పూరిల్లు అగ్నికి ఆహుతి కావడంతో ఆ బాధితులకు రూ. 10,000 నగదు తక్షణ సహాయాన్ని జనసేన పార్టీ తాజాగా అందించింది. స్థానిక వెనుకబడిన తరగతుల సామాజిక వర్గానికి చెందిన బీద కుటుంబీకులైన పోలవరపు చంద్రరావు, లక్ష్మి దంపతులు గత్యంతరం లేక పూరిపాకలో నివసిస్తూ కుల వృత్తితో జీవనం కొనసాగిస్తూ ఉన్నారు. వీరు నిద్రలో ఉండగా తెల్లవారు జామున పూరిల్లు ప్రమాదవశాత్తు దగ్ధమైంది. పూర్తిగా దగ్ధమైన ఇంట్లోని 7 కాసుల బంగారం, చీటీ పాట నగదు రూ. 1,000,00లు, వంట సామానులు, బట్టలు తదితర వస్తువులు సమస్తం దగ్ధం అయ్యాయి. ఈ అగ్నిప్రమాదం విషయాన్ని పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస్ కు గ్రామ జనసేన నాయకులు చేరవేసారు. వెంటనే ఆయన కొడవలి గ్రామ జనసేన నాయకులు, జన సైనికులతో ఆ సాయంత్రం 4 గంటలకు కలిసి వెళ్ళి అగ్నిప్రమాదానికి దగ్ధమైన ఇంటిని పరిశీలించారు. ఈ అగ్ని ప్రమాద భాదితులైన పోలవరపు లక్ష్మి, చంద్రరావు దంపతులను కలిసి అగ్నిప్రమాదం గురించి జనసేన పార్టీ ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస్ అడిగి తెలుసు కున్నారు. జనసేన పార్టీ తరపున తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 10,000లను పోలవరపు లక్ష్మి,చంద్రరావు దంపతులకు మర్రెడ్డి అందజేశారు. ప్రభుత్వం నుండి వచ్చే ఇండ్ల స్థలం యిప్పించి, నూతన గృహ నిర్మాణానికి తగు ఆర్థిక సహాయాన్ని గృహనిర్మాణ శాఖ ద్వారా అందిస్తామని, అగ్నిప్రమాద భాదితులకు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని త్వరగా ఇప్పించేందుకు తగు చర్యలు తీసుకొంటామని ప్రమాద బాధితులు పోలవరపు లక్ష్మి, చంద్రరావు దంపతులకు మర్రెడి శ్రీనివాస్ ధైర్యం చెప్పారు. మర్రెడ్డి వెంట కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు, పిల్లా శ్రీధర్, వెన్నపు చక్రరావు, మర్రి దొరబాబు, దేవరపల్లి చినబాబు, వెలుగుబంటి రాజబాబు, జ్యోతుల సతీష్, ఓదురు నాగేశ్వరరావు, అన్నదేవర పట్టాభిరామయ్య, జోగేశ్వరరావు, పినకా దుర్గ, చల్లా లక్ష్మి, పిల్లా రమ్యజ్యోతి, కొడవలి గ్రామజనసేన నాయకులు నక్కా నారాయణ మూర్తి, మద్దాల రామకృష్ణ, మురుకుర్తి యేసు, మల్లిపాము కొటి, జోడా శ్రీను,శకుక్కా నాగశ్రీను ఉన్నారు.

## పోలవరం సందర్శనలో ఉన్న ముఖ్యమంత్రిని కలిసిన
## రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ కు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్ ప్రస్తుతం ఏ స్థితిలో ఉన్నది నిర్మాణ పనులు తదితర విషయాలను పరిశీలించడానికి వచ్చిన ముఖ్యమంత్రికి పోలవరం ప్రాజెక్టు అధికారులతో పాటు ఇరిగేషన్ అధికారులు సీఎం చంద్రబాబుకు నాయుడుకు ప్రాజెక్టు పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా హెలీప్యాడ్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి రాజానగరం నియోజకవర్గానికి సంబంధించిన కొన్ని విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.



## దేవాలయ భూములను
## ఆక్రమిస్తే సహించేది లేదు

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**

దేవాలయాల భూములను ఆస్తులను పరిరక్షించాలని దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారులను రాజానగరం ఎమ్మెల్యే బొత్తుల బలరామకృష్ణ ఆదేశించారు. దేవదాయ భూములను ఆస్తులను ఎవరైనా ఆక్రమిస్తే సహించేది లేదని తెలిపారు తెలిపారు. నియోజకవర్గంలో 17 దేవాలయాలు రెండు సత్రాలకు సంబంధించి ఆస్తులను పరిరక్షించి దాతల ఆశయాలను కాపాడాలని ఎమ్మెల్యే కోరారు. దేవునికి సంబంధించిన భూముల విషయంలో ఏమాత్రం రాజీ పడకుండా ముందుకు సాగాలని ఈ విషయంలో దేవదాయ ధర్మదాయ శాఖ అధికారులు కార్యనిర్వాహణ అధికారులు ఏ విధమైన ఒత్తిళ్లకు తలగకుండా పనిచేయాలని పేర్కొన్నారు. దేవదాయ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రాజానగరం నియోజకవర్గానికి సంబంధించిన కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, దేవస్థానానికి సంబంధించిన ఆస్తులు భూముల విషయంతో పాటు కోరుకొండ, సీతానగరం రాజానగరం మండలాల్లో దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాలు అక్కడ నెలకొన్న సమస్యలను దేవదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని ఆలయాలు అక్కడ నెలకొన్న సమస్యలు దేవదాయ ధర్మదాయ శాఖ అన్నవరం డిప్యూటీ కమిషనర్ రమేష్ బాబు ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణకు వివరించారు. కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి సంబంధించిన రాజగోపురం నిర్మాణానికి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. వివిధ దశల్లో ఉన్న 22 గుడుల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలన్నారు .ఈ సమావేశంలో అన్నవరం డిఈ ఉదయ్ కుమార్, నియోజకవర్గం ఆలయాల ఈ ఓ లు,అధికారులు పాల్గొన్నారు. ఎన్.డి.ఏ. విజయానికి జ్యోతుల బృందం కృతజ్ఞతా పర్యటన.



## చేనేతలను ఆదరించాలి పెద్దిరాజు



**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్ :**

ప్రజలు చేనేత వస్త్రాలు విరివిగా కొనుగోలు చేసి చేనేత కార్మికులను ఆదరించాలని జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి కె.పెద్దిరాజు కోరారు. జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారి, కాకినాడ, వారి నిర్వహణలో 16నుండి 22 వరకు 7రోజుల పాటు ఈ ప్రదర్శన ఉంటుందన్నారు.జిల్లా పోలీసు కార్యాలయం ప్రక్కన చేనేత సహకార సంఘముల ఆధ్వర్యములో చేనేత వస్త్ర ప్రదర్శన మరియు అమ్మకములు జరుగుతాయన్నారు. ఈ ప్రదర్శనలో రాష్ట్రంలోని ప్రఖ్యాతి గాంచిన వివిధ జిల్లాల చేనేత మరియు పట్టు వస్త్రాలతోపాటు కాటన్, మెర్సిరైఖేడ్, టైడై చీరలు, సికో చీరలు, మాధవరం,వెంకటగిరి, జరీ చీరలు, మంగళగిరి డ్రెస్ మెటీరియల్స్, ఉప్పాడ జమధాని చీరలు, షర్టింగ్స్, కలంకారి వస్త్రా లు, పెద్దాపురం సిల్క్ షర్టింగ్స్ మరియు ప్రఖ్యాతి గాంచిన బెడ్ షీట్స్ మరియు ఇంకా పేరెన్నికగన్న ఆకర్షణీయమైన వస్త్ర ఉత్పత్తులు అందుబాటులో ఉండునన్నారు.ఈ వస్త్ర ప్రదర్శనకు ప్రవేశము ఉచితము మరియు చేనేత ఉత్పత్తులు సరసమైన ధరలకు అందుబాటులో ఉంచబడినవని తెలిపారు. కాకినాడ మరియు పరిసర ప్రాంతములలో ఉన్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకొని చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి, చేనేత వస్త్రాలను ధరించి నేత కార్మికులకు చేయుతనివ్వవలసినదిగా కోరారు.

### నల్ల ఉప్పు నీటిని ఖాళీ కడుపుతో తాగితే

# ఏం జరుగుతుందో తెలుసా?



ఉప్పు వంటకు రుచిని ఇస్తుంది. ఉప్పు లేని వంట ఎవరూ తినలేరు కూడా. ఉప్పులో చాలా రకాలున్నాయి. వాటిలో రాతి ఉప్పు, సాధారణ ఉప్పు మాత్రమే కాకుండా కొన్ని రకాల స్నాక్స్ లోనూ, వంటలలోనూ ప్రత్యేకంగా నల్ల ఉప్పును వాడుతుంటారు. బ్లాక్ సాల్ట్ అని పిలుచుకునే ఈ నల్ల ఉప్పును నీటిలో కలిపి ప్రతి రోజూ ఉదయమే ఖాళీ కడుపుతో తాగడం వల్ల ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలుంటాయని అంటున్నారు. నల్ల ఉప్పును, నల్ల ఉప్పు నీటిని ఆరోగ్య ప్రయోజనాల కోసం.. ఆయుర్వేదంలో చాలా ఏళ్ల నుండి ఉపయోగిస్తున్నారు. నల్ల ఉప్పులో సోడియం క్లోరైడ్, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్ వంటి ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. నల్ల ఉప్పు నీటిని ఉదయాన్నే ఖాళీ కడుపుతో తాగితే ఏం జరుగుతుందంటే.. నల్ల ఉప్పు నీరు కాలేయాన్ని శుధి చేయడంలో సహాయపడుతుంది. ఈ ఉప్పు ప్రత్యేకత ఏమిటంటే ఇది కాలేయ కణాలలో పేరుకుపోయిన మురికిని బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఇది మాత్రమే కాకుండా కాలేయం పనితీరును వేగవంతం చేస్తుంది. కాలేయానికి పొంచి ఉండే ఇతర వ్యాధులను నివారిస్తుంది. కేవలం కాలేయాన్ని మాత్రమే కాదు.. నల్ల ఉప్పు నీరు తాగితే శరీరం కుడా శుద్ధి అవుతుంది. శరీరంలో ఉండే టాక్సిన్లు బయటకు వెళ్లిపోతాయి. చర్మ సంబంధ సమస్యలను తగ్గించడంలో నల్ల ఉప్పు నీరు చాలా సహాయపడుతుంది. రక్తాన్ని శుద్ధి చేస్తుంది. చర్మ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. చర్మాన్ని కాంతివంతం చేయడంలో సహాయపడుతుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో నల్ల ఉప్పు నీరు తాగడం వల్ల జీవక్రియ రేటు పెరుగుతుంది. పొట్టను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్దకం సమస్యను తగ్గించడంలో సహాయపడుతుంది. మలబద్ధకాన్ని తగ్గించడం ద్వారా పైల్స్ సమస్య కూడా తగ్గుతుంది. ఒకే రకమైన జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్ల కారణంగా చాలామంది ఎసిడిటీ సమస్యను ఎదుర్కొంటూ ఉంటారు. అయితే నల్ల ఉప్పు నీటిలో ఆల్కలీన్ స్వభావం ఉంటుంది. ఇది ఎసిడిటీని తగ్గించడంలో.. కడుపులో ఆమ్లాలను తటస్థం చేయడంలో సహాయపడు తుంది. గుండెల్లో మంట, యాసిడ్ రిఫ్లక్స్ నుండి ఉపశమం కలిగిస్తుంది. ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో నల్ల ఉప్పు, కాసింత నిమ్మరసం కలిపి తీసుకుంటే ఎసిడిటీ సమస్య మరింత తొందరగా తగ్గుతుంది. జీవక్రియ కూడా బాగుంటుంది.

## గొంతు గర గర పోవాలంటే



ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు సంభవిస్తున్నాయి. ఈ సమయంలో బ్యాక్టీరియా మన శరీరంపై దాడికి సిద్ధమవుతుంది. ముఖ్యంగా గొంతు సమస్యలు తెగ ఇబ్బంది పెడతాయి. గొంతులో గరగరగా ఉందంటే మన శరీరంలోకి ఏవో బ్యాక్టీరియా ప్రవేశిస్తోందని, వాటిపై మన రోగ నిరోధక శక్తి పోరాడుతోందని అర్థం. జలుబు, జ్వరం, అలెర్జీలు, కాలుష్యం, పొగ వంటివి గొంతు గరగరకు దారితీస్తాయి. దీన్ని సులభంగా దూరం చేసుకోవాలంటే కొన్ని చిట్కాలు పాటించాలి. గోరు వెచ్చని పాలలో అర టీ స్పూన్ పసుపు వేసి తాగాలి. ఇలా చేస్తే గొంతులో గరగర మాయమవుతుంది. %-% ల్లాన్ని పేస్ట్ చేసి, దాల్చిన చెక్కను పొడి చేసి, వాటితో టీ పొడి కలిపి టీ పెట్టుకొని తాగాలి. ఇలా రోజుకు మూడుసార్లు చేస్తే ఫలితం కనిపిస్తుంది. అల్లాన్ని మెత్తగా నూరి, టీలో కలిపి ఐదు నిమిషాలు మరిగించి తాగినా మంచి ఫలితం ఉంటుంది. పుదీనా ఆకుల్ని నీటిలో వేసి ఐదు నిమిషాలు మరిగించి, ఆకులు తీసివేసి, ఆ నీళ్లు తాగాలి.




### డెంగ్యూలో ప్లేట్‌లెట్ కౌంట్ తగ్గితే

## ఈ 5 ఆహారాలను తినండి!



దేశంలోని పలు ప్రాంతాల్లో డెంగ్యూ జ్వరం ముప్పు విస్తరిస్తోంది. డెంగ్యూలో, రక్తంలో ప్లేట్‌లెట్స్ లోపం ఉంటుంది. దీని కారణంగా బలహీనత ఏర్పడుతుంది. ప్లేట్‌లెట్ కౌంట్ చాలా తగ్గితే, అది రోగి మరణానికి కూడా దారి తీస్తుంది. ఈ రోజుల్లో డెంగ్యూ ప్రమాదం ఎక్కువగా ఉంది. అటువంటి పరిస్థితిలో, రోగి యొక్క ప్లేట్‌లెట్ కౌంట్ తగ్గకుండా, దానిని పెంచడానికి ఆహారంలో కొన్ని అంశాలను చేర్చాలి. రక్తంలో ప్లేట్‌లెట్స్‌ను వేగంగా పెంచే ఆహారం వంటి గురించి తెలుసుకుందాం. విటమిన్ సి తీసుకోవడం వల్ల రక్తంలో ప్లేట్‌లెట్ కౌంట్ వేగంగా పెరుగుతుంది. ప్లేట్‌లెట్లను పెంచుకోవడానికి కివి మంచి ఆహారం అని ఆరోగ్య నిపుణులు కూడా నమ్ముతున్నారు. దీనితో పాటు, మీరు నిమ్మ, నారింజ, ద్రాక్ష వంటి పుల్లని పండ్లను తినవచ్చు. ఇది వేగంగా కోలుకోవడానికి సహాయపడుతుంది.

**మేక పాలు:** ప్లేట్‌లెట్లను పెంచడానికి మేక పాలు ఔషధంలా పనిచేస్తాయి. రక్తంలో ప్లేట్‌లెట్ల సంఖ్య గణనీయంగా తగ్గినట్లయితే...మీరు మేక పాలు తాగవచ్చు. పచ్చి, తాజా పాలు తాగడం మంచిది. వీటితో పాటు పాల ఉత్పత్తులు కూడా మేలు చేస్తాయి.

**కొబ్బరి నీరు:** కొబ్బరి నీరు శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది. ప్లేట్‌లెట్లను పెంచడంలో కూడా మేలు చేస్తుంది. డెంగ్యూలో వాంతులు కావడం వల్ల డీహైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉందని..దీనిని కొబ్బరి నీళ్లతో నివారించవచ్చు. ఇది రక్త కణాలకు, హిమోగ్లోబిన్‌కు కూడా మంచిది.

**బొప్పాయి ఆకు రసం:** తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మంచిది. డెంగ్యూ వ్యాధిగ్రస్తులు బొప్పాయి తినాలని సూచించారు. దీనితో పాటు బొప్పాయి ఆకులు కూడా ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిని ఉడికించి రసం తీసి తాగితే ప్లేట్‌లెట్స్ పెరుగుతాయి.

## చింత చిగురుతో ప్రయోజనాలు



విరివిగా లభ్యమయ్యే చింత చిగురుతో ఎన్నో లాభాలున్నాయి. రుచికరమైన ఆహారంగానే కాక దీన్ని తినడం వల్ల ఆరోగ్యం కూడా చేకూరుతుంది. మలబద్ధకం సమస్య తొలగిపోతుంది. పైల్స్ ఉన్న వారికి కూడా బాగానే పనిచేస్తుంది. ఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండడం వల్ల చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచిది పెంచుతుంది. చింత చిగురును ఉడికించిన నీటిని పుక్కిలిస్తే గొంతు నొప్పి, మంట, వాపు తగ్గుతాయి. యాంటీ ఇన్‌ఫ్లేమేటరీ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. వేడి మసాలా పదార్థాలు తినడం వల్ల నోటిలో వచ్చే పగుళ్లు, పూతలను తగ్గిస్తుంది. శరీరంలో ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. దీనితో చేసిన వంటలను చిన్నారులకు తినిపిస్తే కడుపులో నులి పురుగుల సమస్య తగ్గుతుంది. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇందువల్ల ఇది శరీర రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. యాంటీ సెప్టిక్, యాంటీ వైరల్ గుణాలు ఉన్నాయి. పలు రకాల క్యాన్సర్లు రాకుండా చూసే ఔషధ గుణాలున్నాయి. ఎముకలు దృఢత్వాన్ని సంతరించుకుంటాయి. థైరాయిడ్ సమస్యలు తగ్గుతాయి. రక్తంలోని చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. ఆర్థరైటిస్ సమస్యతో బాధ పడుతున్న వారికి ఇది మేలు చేస్తుంది. శరీరంలోని వ్యర్థాలను బయటికి పంపే గుణాలున్నాయి.

## పొటాటో రోజూ తింటే ఆరోగ్యకరమైనా?!



పొటాటో అంటే ఎవరికి ష్టం ఉండదు చెప్పండి. మరీ ముఖ్యంగా చిన్నపిల్లలకి పొటాటోతో చేసిన ఏ వంటకమైనా ఎంతో ఇష్టంగా తింటారు. ఇక పెద్దవాళ్లు కూడా పొటాటో సలాడ్, ఫ్రెంచ్ ఫ్రైస్ ఇలాంటి రకరకాల వంటకాలతో దీన్ని రోజూ తింటూనే ఉంటారు. ఇలా బంగాళదుంపని రోజూ తింటే ఆరోగ్యానికి మంచిదా? కాదా? లేదా ఏవైనా అనారోగ్య సమస్యలు వస్తాయా? అని తెలుసుకోవాలనుందా? దీనికి వైద్యులు ఏం సూచిస్తున్నారంటే%?! పొటాటోలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. అలాగే ఐరన్, విటమిన్ సి, విటమిన్ బి6లు కూడా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికెంతో మేలు చేస్తాయి. బంగాళదుంపల్ని నూనెలో డీప్ ఫ్రై చేసుకుని తినడం కన్నా.. వాటిని ఉడకబెట్టుకుని తింటే ఆరోగ్యానికి మంచిదని న్యూట్రీషియన్లు చెబుతున్నారు. నూనెలో వేయించిన పొటాటోని తీసుకుంటే శరీరంలో అనారోగ్యకరమైన కొవ్వు పేరుకుపోయే ప్రమాదం ఉంది. దీంతో అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. మీకు నీరసంగా ఉన్నప్పుడు ఉడకబెట్టిన బంగాళదుంపల్ని తీసుకుంటే తక్షణమే శక్తి వస్తుంది. ముఖ్యంగా పొటాటో మెదడు, ఎముకల ఆరోగ్యానికి ఎంతోమంచిది. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్న బంగాళదుంపల్ని మధుమేహ వ్యాధిగ్రస్తులు వైద్యుల సలహా మేరకే వాటిని తీసుకోవాలి.

### జీవిత బీమా నూతన బీమా

## ప్రీమియంలో 15% వృద్ధి



దేశంలోని జీవిత బీమా కంపెనీల నూతన బీమా ప్రీమియం, పాలసీల్లో పెరుగుదల నమోదయ్యింది. ప్రస్తుత ఏడాది మేలో జీవిత బీమా కంపెనీల నూతన వ్యాపార ప్రీమియం (ఎన్‌బిపి) 15.5 శాతం పెరిగిందని లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ గణంకాలు వెల్లడించాయి. గడిచిన నెలలో పరిశ్రమ ప్రీమియం ఆదాయం రూ.27,034.2 కోట్లుగా నమోదయ్యింది. 2023 ఇదే నెలలో రూ.23,477.8 కోట్ల ప్రీమియం వసూల్లయ్యింది. గత మే నెలలో వ్యక్తిగత జీవిత బీమా కొత్త పాలసీలు 12.45 శాతం పెరిగి 18,68,096గా నమోదయ్యాయి. గతేడాది ఇదే నెలలో కొత్తగా 16,61,324 పాలసీలు జారీ అయ్యాయి. 2024 మేలో గ్రూపు పాలసీ ప్రీమియం వసూళ్లు 13.15 పెరుగుదల చోటు చేసుకుంది. వ్యక్తిగత, కార్పొరేట్ వినియోగదారుల నుండి మెరుగైన బీమా రక్షణకు బలమైన డిమాండ్ చోటు చేసుకుందని లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ తెలిపింది. ఇది బీమా విస్తరణలో భవిష్యత్ పురోగతికి అవకాశాలను సృష్టిస్తోందని పేర్కొంది.

## 22న జిఎస్‌టి కౌన్సిల్ భేటీ




ఏడు నెలల తర్వాత జిఎస్‌టి కౌన్సిల్ భేటీ కానుంది. జూన్ 22వ తేదీన న్యూఢిల్లీలోనివిజ్ఞాన్ భవన్‌లో ఈ నెల 22న ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన 53వ జిఎస్‌టి కౌన్సిల్ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ఆయా రాష్ట్రాలకు చెందిన ఆర్థిక మంత్రులు హాజరుకానున్నట్లు జిఎస్‌టి కౌన్సిల్ ఓ ట్వీట్‌లో వెల్లడించింది. కాగా.. ఈ సమావేశంలో ఏ అంశాలను చర్చించనున్నారో ప్రకటించలేదు. గతేడాది అక్టోబర్ 7న చివరిసారిగా జిఎస్‌టి కౌన్సిల్ సమావేశం జరిగింది. అందులో క్యాసినో, గుర్రపు పందేలు, ఆన్‌లైన్ గేమింగ్‌లపై 28 శాతం పన్నులను విధించారు.





### కార్పొరేట్లకు

## రూ.5 లక్షల కోట్ల రుణాలు..!



కార్పొరేట్ల రుణాల డిమాండ్‌లో భారీ పెరుగుదల ఉందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఛైర్మన్ దినేష్ కుమార్ ఖరా అన్నారు. బడా పారిశ్రామికవేత్తలకు సంబంధించి ప్రస్తుతం రూ. 5 లక్షల కోట్ల విలువైన రుణాల జారీ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. కార్పోరేట్‌ల వద్ద పుష్కలంగా నగదు నిల్వలు ఉన్నప్పటికీ.. ఇంతక్రితం మాదిరిగా కాకుండా, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు, సామర్థ్య విస్తరణకు నిధులు సమకూర్చేందుకు రుణాలను కోరుతున్నారని తెలిపారు. టర్మ్ లోన్ శాతాన్ని 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గించామన్నారు. వర్కింగ్ మూలధనం వినియోగంలో పెరుగుదల ఉందని.. ప్రస్తుత రుణ డిమాండ్ స్పష్టం చేస్తుందన్నారు. ఈ మార్పులు గణనీయమైన ప్రయివేటు రంగ అవకాశాలను సూచిస్తాయని ఖరా తెలిపారు. రుణాల విలువను సృష్టించేందుకు ఎస్‌బిఐ మంచి స్థానంలో ఉందన్నారు. ప్రాసెసింగ్ ప్రక్రియలోని కొత్త ప్రతిపాదనలు ఆశాజనకంగా ఉన్నాయన్నారు. దాదాపు రూ.5 లక్షల కోట్ల విలువ చేసే అప్పుల కోసం తమ వద్ద కార్పొరేట్లు ప్రతిపాదనలు పెట్టారన్నారు. ఈ ఏడాది రిటైల్, వ్యవసాయం, ఎంఎస్‌ఎంఇ రుణాల రంగాలలో 16 శాతం వృద్ధి చోటు చేసుకోవచ్చని అంచనా వేశారు. రిటైల్, అగ్రికల్చర్, ఎంఎస్‌ఎంఇ రుణాలకు సంబంధించి తమకు ఎలాంటి సవాళ్లు లేవని ఖరా తెలిపారు. ఈ రంగాలకు గత ఆర్థిక సంవత్సరం 2023-24లో రూ.21 లక్షల కోట్ల రుణాలు జారీ చేశామన్నారు. అధిక వడ్డీ రేట్లు ఉన్నప్పటికీ ఎస్‌బిఐ రిస్క్ అసెస్‌మెంట్, పూచీకత్తు ప్రక్రియల పటిష్టంగా ఉందన్నారు. వడ్డీ రేట్ల ప్రభావం రుణ పుస్తకం నాణ్యతపై ప్రభావం చూపిస్తాయని భావించడం లేదన్నారు. గృహాలు, వాహన రుణాలపై ఎలాంటి ఒత్తిడి లేదన్నారు. మొత్తం రిటైల్ పోర్ట్‌ఫోలియోలో స్థూల ఎన్‌పిఎలు 0.7 శాతంగా మాత్రమే ఉన్నాయన్నారు. ఇది తమ పూచీకత్తు ప్రమాణాలు, సరైన నాణ్యమైన వ్యాపారాన్ని ఎంచుకునే తమ సామర్థ్యానికి నిదర్శనమన్నారు. తనఖా, కారు రుణాలను పూచీకత్తుతో చెల్లించడంతో తమకు అవకాశాలు పెరుగుతున్నాయని.. ఈ విభాగాల్లో ఎటువంటి సవాళ్లు లేవన్నారు.

## ఉచిత సిమ్ కార్డ్‌పై వేటు





టెలికం కంపెనీల మధ్య ఉన్న పోటీ వల్ల ఇప్పటి వరకు సిమ్ కార్డులు ఉచితంగా అందించాయి. ప్రస్తుతం దేశంలో బిఎస్ఎన్ఎల్ మినహా మూడు ప్రయివేటు టెల్కోలు మాత్రమే మిగలడంతో టెలికం మార్కెట్‌పై గుత్తాధిపత్యం పెరిగింది. క్రమంగా చార్జీలు పెంచుతూ.. వినియోగదారులపై భారం మోపుతున్నాయి. ఇదే క్రమంలో సిమ్ కార్డులను ఉచితంగా జారీ చేసిన కంపెనీలు.. ఇకపై కొత్త కనెక్షన్లకు ఛార్జీ వసూలు చేయనున్నాయి. ఇందుకోసం టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) ప్రతిపాదనలు సిద్ధం చేసిందని సమాచారం. ఫోన్ నంబర్‌కు, ల్యాండ్‌లైన్ నంబర్‌కు ఛార్జీలు వసూలు చేయాలని యోచిస్తోందని రిపోర్టులు వస్తున్నాయి. సహజ వనరుల్లానే ఫోన్ నంబర్ కూడా చాలా విలువయ్యిందని ట్రాయ్ భావిస్తుందని ఓ ఆంగ్ల మీడియాలో కథనాలు వస్తున్నాయి. కానీ.. ఇంతకాలం ఈ విషయాన్ని ఎవరి ప్రయోజనం కోసం పట్టించుకోలేదో స్పష్టం చేయలేదు. తక్కువ వినియోగ నంబర్ల విషయంలో ఆయా కంపెనీలకు జరిమానా విధించాలని ట్రారు యోచిస్తోంది.

## సామ్‌సంగ్ గెలాక్సీ ఎఐ సూపర్ సేల్




ప్రముఖ స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ తన గెలాక్సీ ఎఐ సిరీస్ మొబైల్స్‌ను తాము అందుబాటులోకి తెచ్చామని బిగ్ సి ఫౌండర్, సిఎండి బాలు చౌదరి తెలిపారు. ఈ ఫోన్ల సూపర్ సేల్ తమ సంస్థ షోరూమ్‌లలో జూన్ 14 తేదీ నుంచి ప్రారంభమవుతుందన్నారు. అంతర్జాతీయంగా అత్యంత పేరు ప్రఖ్యాతులు పొందిన గెలాక్సీ ఎఐ సిరీస్ మొబైల్ ఫోన్ల సూపర్ సేల్ తెలుగు రాష్ట్రాలలోని తమ షోరూంలల్లో లభ్యమవుతాయన్నారు. వీటి ప్రారంభపు ధర రూ.39,999గా ఉందన్నారు. సర్కిల్ టు సెర్చ్, లైవ్ ట్రాన్స్లేట్, చాట్ అసిస్ట్, నోట్ అసిస్ట్, 50 ఎంపి అడాప్టివ్ పిక్సెల్ టెక్నాలజీ తో కూడిన కెమెరా, నైటోగ్రఫీ, ఎఐ ఎడిట్ కెమెరా, గేమింగ్, స్నాప్ డ్రాగన్ 8 జెన్ 3, బిగ్గర్ వేపర్ ఛాంబర్ తదితర అత్యంత అధునాతన ఫీచర్లు ఈ ఫోన్‌లో ఉన్నాయన్నారు. వీటిని జీరో డౌన్ పేమెంట్, 24 నెలల నో కాస్ట్ ఇఎంఐ వంటి సదుపాయాలు లభిస్తాయని తెలిపారు. వీటి కొనుగోళ్లపై రూ.16000 వరకు ఇన్ స్టంట్ క్యాష్ బ్యాక్, రూ 18,000 వరకు ఎక్స్ఛేంజ్ బోనస్ వంటి ఆకర్షణీయమైన ఆఫర్లు లభిస్తాయన్నారు.


# తెలుగమ్మాయి స్కిన్ షో



జ్ఞానేశ్వరి కంద్రేగుల.. తెలుగులో పెళ్లిచూపులు టీవీ షోతో ఫుల్ పాపులర్ అయిన విషయం తెలిసిందే. మోడల్ గా కెరీర్ స్టార్ట్ చేసిన ఈ బ్యూటీ.. కొన్ని షార్ట్ ఫిల్మ్ లో యాక్ట్ చేసి మంచి పేరు సంపాదించుకుంది. దీంతో సినిమాల్లో మెల్లగా అవకాశాలు అందుకోవడం మొదలుపెట్టింది. అదే సమయంలో యాంకర్ ప్రదీప్ లీడ్ చేసిన పెళ్లి చూపులు షోలో పాల్గొని తన అందచందాలతో అలరించింది. 14 మంది అమ్మాయిలు పాల్గొన్న ఆ షోలో జ్ఞానేశ్వరి టైటిల్ ను సొంతం చేసుకుంది. అయితే షోలో గెలిచిన వారితో ప్రదీప్ కు పెళ్లి చూపులు జరుగుతాయని నిర్వాహకులు అప్పట్లో వెల్లడించారు. ఆ తర్వాత పెళ్లి చూపులు జరిగాయని కూడా జ్ఞానేశ్వరి చెప్పింది. కానీ ఇప్పటివరకు మళ్లీ ఇద్దరు కలిసి కనిపించలేదు. దీంతో ఇదంతా పబ్లిసిటీ స్టంట్ అని ఈజీగా అర్థమైపోయింది. ఇక షోతో వచ్చిన పాపులారిటీతో సినిమాల్లో ఛాన్సులు కొట్టేసింది. సినిమాల్లో ఎంత బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉంటోంది జ్ఞానేశ్వరి. ఎప్పటికప్పుడు గ్లామరస్ పిక్స్ పోస్ట్ చేస్తూ ఫాలోవర్స్ పెంచుకుంటోంది. పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ విషయాలు షేర్ చేసుకుంటూ ఫ్యాన్స్ తో టచ్ లో ఉంటోంది. మిర్రర్ సెల్ఫీలు పోస్ట్ చేస్తూ అలరిస్తోంది. ఈమధ్య గ్లామర్ డోస్ పెంచేసి మరీ అందాలను ఆరబోస్తోంది. హీటు పుట్టించే పిక్స్ షేర్ చేస్తూ సెగలు పుట్టిస్తోంది జ్ఞానేశ్వరి. ప్రస్తుతం వెకేషన్ లో ఉన్న జ్ఞానేశ్వరి.. తాజాగా మైండ్ బ్లోయింగ్ పిక్స్ ఇన్‌స్టాలో షేర్ చేసింది. బీచ్ లో బోట్ పై విహరిస్తున్నట్టుగా కనిపించింది. బ్లూ అండ్ ఎల్లో బికినీలో స్కిన్ షోతో ఫిదా చేసింది. క్యాప్ పెట్టుకుని కర్లీ హెయిర్ తో అట్రాక్ట్ చేస్తోంది. ఇప్పుడు ఆమె పిక్స్ ఓ రేంజ్ లో వైరల్ అవుతున్నాయి. అమ్మడి స్కిన్ షోకు ఫ్లాట్ అయ్యామని చెబుతున్నారు. మిస్టర్ అండ్ మిస్ మూవీతో సూపర్ క్రేజ్ సంపాదించుకుంది. ఆ తర్వాత నీ జతగా, మాయలో, చక్రవ్యూహం వంటి వివిధ సినిమాల్లో కనిపించి ఆకట్టుకుంది.

సినీ వాయిస్ CINEMA

# మాస్ కిక్ మిస్టర్ బచ్చన్ షో రీల్




టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ ప్రస్తుతం మిస్టర్ బచ్చన్ మూవీలో నటిస్తున్న విషయం తెలిసిందే. నామ్ తో సునా హెూగా ట్యాగ్ లైన్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే రవితేజ, హరీష్ శంకర్ కాంబోలో వచ్చిన షాక్, మిరపకాయ్ సినిమాలు మంచి హిట్ అయ్యాయి. దీంతో మిస్టర్ బచ్చన్ మూవీపై సినీ ప్రియులతో పాటు రవితేజ ఫ్యాన్స్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ గ్రాండ్ గా నిర్మిస్తున్న ఈ సినిమా.. బాలీవుడ్ హిట్ మూవీ రైడ్ కు రీమేక్ గా తెరకెక్కుతోంది. సినిమాలో రవితేజ బిగ్ బి అమితాబ్ బచ్చన్ ఫ్యాన్ గా కనిపించనున్నారు. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన పోస్టర్ లో అమితాబ్ పోజులో కనిపించి ఆకట్టుకున్నారు రవితేజ. భాగ్యశ్రీ బొర్సే హీరోయిన్ గా యాక్ట్ చేస్తోంది. ఈ సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తోంది. ప్రస్తుతం మూవీ షూటింగ్ స్పీడ్ గా జరుగుతోంది. ఇప్పటి వరకు సినిమా నుంచి పోస్టర్లను రిలీజ్ చేసిన మిస్టర్ బచ్చన్ మేకర్స్.. తాజాగా షో రీల్ పేరుతో ఫస్ట్ గ్లింప్స్ ను విడుదల చేశారు. ఎలాంటి డైలాగ్స్ లేకుండా ఫుల్ మాస్ ఎంటర్టైనర్ గా సాగుతుంది షో రీల్. వీడియో అంతా రవితేజ తన మాస్ యాక్షన్ తో వేరే లెవల్ లో అలరించారు. చెప్పాలంటే.. తనదైన మాస్ స్వాగ్ తో ఆయన అదరగొట్టేశారు. అయితే డైలాగ్స్ లేకపోయినా.. యాక్షన్ లో క్లియర్ గా హరీష్ శంకర్ మార్క్ కనిపించింది. మిస్టర్ బచ్చన్ లో రవితేజ ఇన్ కమ్ టాక్స్ ఆఫీసర్ గా కనిపించనున్నట్లు లేటెస్ట్ గ్లింప్స్ చూస్తుంటే ఈజీగా తెలుస్తుంది. ఇన్ కమ్ ట్యాక్స్ ఆఫీసర్ గా రవితేజ.. పెద్ద రాజకీయ నాయకుడి ఇంటికి రైడ్ కు వెళ్లాక ఏం జరిగిందనే అంశంతో మూవీని తెరకెక్కిస్తున్నట్లు అర్థమవుతుంది. 1990 బ్యాక్ డ్రాప్ లో ఈ సినిమా రూపొందుతున్నట్లు కనిపిస్తోంది. మూవీలో యాక్షన్ తో పాటు లవ్ ఎలిమెంట్ కూడా ఉండబోతున్నట్లు క్లియర్ గా తెలుస్తోంది. రాజకీయ నాయకుడి పాత్రలో జగపతిబాబు నటిస్తున్నట్లు చూపించారు మేకర్స్. ఆ తర్వాత భాగ్య శ్రీ బొర్సేని కూడా పరిచయం చేశారు. కాసేపే ఆమె ఉన్నా ఆకట్టుకుంటోంది. మిక్కీ జే మేయర్ అందించిన బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ బాగుంది. మొత్తానికి ప్రమోషన్స్ లో భాగంగా రిలీజ్ చేసిన మిస్టర్ బచ్చన్ గ్లింప్స్.. అదిరిపోయిందని నెటిజన్లు చెబుతున్నారు. ఫ్యాన్స్ అయితే పండుగ చేసుకుంటున్నారు. మరి ఈ మూవీ ఎప్పుడు రిలీజ్ అవుతుందో చూడాలి.అ



# కల్కిలో ఊరమాస్ ఉందా ?

మహానటి తర్వాత నాగ్ అశ్విన్ ప్రభాస్ తో కల్కి సినిమా తో వస్తున్నాడు. మరో 10 రోజుల్లో ఆ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఈ సినిమాను వైజయంతి మూవీస్ 500 కోట్ల పైన బడ్జెట్ పెట్టారని తెలిసిందే. ప్రచార చిత్రాలన్నీ సినిమాపై సూపర్ క్రేజ్ ఏర్పరుస్తుండగా ప్రభాస్ ఊర మాస్ ఫ్యాన్స్ మాత్రం కాస్త ఆలోచనలో పడ్డారు. కల్కి సినిమా హై టెక్నికల్ వ్యాల్యూస్ తో అడ్వాన్స్డ్ మూవీగా వస్తుంది. ఈ సినిమాలో ప్రభాస్ మాస్ ఫ్యాన్స్ కి నచ్చే అంశాలు ఉంటాయా అని డౌట్ పడుతున్నారు. ఐతే మేకర్స్ మాత్రం అలాంటి డౌట్లు పెట్టుకోనక్కర్లేదని అంటున్నారు. ప్రభాస్ మాస్ ఫ్యాన్స్ కూడా ఇష్టపడే భారీ యాక్షన్ సీన్స్ కల్కిలో ఉంచాడు నాగ్ అశ్విన్. ఊర మాస్ ఆడియన్స్ కూడా విజిల్స్ వేసేలా స్టోరీ టెల్లింగ్ ఉంటుందని. కచ్చితంగా రెబల్ స్టార్ ఫ్యాన్స్ ఎవరు కూడా కల్కి చూసి డిజప్పాయింట్ అయ్యే ఛాన్స్ లేదని అంటున్నారు. రెబల్ ఫ్యాన్స్ మాత్రమే కాదు కామన్ ఆడియన్స్ కూడా ఈ సినిమా చూసి వారెవా అనేస్తారని అంటున్నారు. ప్రభాస్ కల్కి సినిమా నెవర్ బిఫోర్ అనే రేంజ్ లో రికార్డులను కొల్లగొట్టేలా ఉంది. సినిమాలో వాడిన మోడ్రన్ కారు బుజ్జిని పరిచయం చేసినప్పటి నుంచి సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. ఇక ఈమధ్యనే వచ్చిన ట్రైలర్ ఐతే సినిమా పురాణాలను టచ్ చేస్తూ ఒక అద్భుతాన్నే సృష్టించేలా ఉందని ఫిక్స్ అయ్యారు. నాగ్ అశ్విన్ విజన్ అనుకున్న రేంజ్ లో ఉంటే మాత్రం సినిమా ఎన్ని రికార్డులను సృష్టిస్తుంది అన్నది ఊహించడం కూడా కష్టమనిపించేలా ఉంది. ఇప్పటికే పాన్ ఇండియా లెవెల్ లో బాక్సాఫీస్ ని షేక్ చేస్తున్న ప్రభాస్ ఈ కల్కితో పాన్ వరల్డ్ లో షేక్ చేసే పరిస్థితి కనబడుతోంది. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ లాంటి లెజెండరీ స్టార్స్ తో పాటుగా దీపిక దిశా పటాని లాంటి గ్లామర్ హీరోయిన్స్ ఉన్న కల్కి సినిమా విజువల్ వండర్ గా అద్భుతాలు క్రియేట్ చేస్తుందని మేకర్స్ చెబుతున్నారు. ఐతే వాటి రేంజ్ ఏంటన్నది తెలియాలంటే సినిమా వచ్చే దాకా వెయిట్ చేయాల్సిందే. తెలుగు రెండు రాష్ట్రాల్లో అయితే కల్కి రిలీజ్ నాడు ఒక రేంజ్ లో హంగామా కనిపించబోతుందని చెప్పొచ్చు. కల్కి సినిమా ఫస్ట్ డే వసూళ్లు కూడా రికార్డు స్థాయిలో ఉంటాయని అంచనా వేస్తున్నారు.

క్రీడా వాయిస్

# ఇక సూపర్-8 సమరం

## అమెరికా, దక్షిణాఫ్రికా మ్యాచ్‌తో ప్రారంభం

ఐసిసి టి20 ప్రపంచకప్‌లో మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే సూపర్-8 బెర్త్‌లు ఖరారయ్యాయి. 20జట్లతో ఈసారి ప్రారంభమైన మెగా టోర్నీలో లీగ్ దశలోనే బలమైన మూడుజట్లు నిష్క్రమించాయి. గ్రూప్-ఎ నుంచి పాకిస్తాన్, సి నుంచి న్యూజిలాండ్, డి నుంచి శ్రీలంక జట్లు సూపర్-8కు చేరడంలో విఫలమయ్యాయి. డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ జట్టు గ్రూప్-బి నుంచి చివరి మ్యాచ్‌లో నమీబియాపై గెలిచి సూపర్-8కు చేరగా.. స్కాట్లాండ్ రన్‌రేట్ ప్రాతిపదికపై సూపర్-8కు చేరడంలో విఫలమైంది. గ్రూప్ లీగ్ మ్యాచ్‌లు ముగిసిన అనంతరం ఇంగ్లండ్, స్కాట్లాండ్ జట్లు 5పాయింట్లతో రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. శ్రీలంక జట్టు 2014 ఛాంపియన్ కాగా.. పాకిస్తాన్ 2009 ఛాంపియన్. ఈ రెండు జట్లు ఈసారి లీగ్ దశలోనే నిష్క్రమించడం అభిమానులను తీవ్ర మానసిక క్షోభకు గురి చేసింది.

**చిన్న జట్ల హవా :** టి20 ప్రపంచకప్‌కు అర్హత సాధించిన జట్లలో ఆతిథ్య అమెరికా జట్టు పెను సంచలనాన్ని నమోదు చేసింది. ఈ జట్టు మెగా టోర్నీకి అర్హత సాధించడమే గొప్ప అనుకుంటే.. ఏకంగా పాకిస్తాన్ వంటి దిగ్గజ జట్టును తొలి మ్యాచ్‌లోనూ ఓడించి సంచలనాన్ని తెరలేపింది. ఇక గ్రూప్ ఆఫ్ డెత్‌గా ఉన్న గ్రూప్-సిలో ఆఫ్ఘనిస్తాన్ జట్టు అంచనాలకు మించి రాణించింది. 2019 వన్డే ప్రపంచకప్ రన్నరప్ న్యూజిలాండ్‌ను ఓడించి సూపర్-8 బెర్త్ దక్కించుకొంది. అదే క్రమంలో ఈ గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిచి టాపర్‌గా సూపర్-8కు చేరడం చెప్పుకోగదగ్గ విషయం. ఆతిథ్య వెస్టిండీస్ జట్టు 2వ స్థానంలో నిలిచి సూపర్-8కు చేరినా.. న్యూజిలాండ్ జట్టు లీగ్ దశలోనే నిష్క్రమించింది. ఇక గ్రూప్-డిలో శ్రీలంక జట్టును బంగ్లాదేశ్ ఓడించింది. ఈ ఫలితం శ్రీలంకకు శరాఘాతంగా తయారైంది. దీంతో ఆ జట్టు లీగ్‌దశను దాటలేకపోయింది. ఈ టోర్నీలో ముందుకు వెళ్లలేకపోయినా పాపువా న్యూగినీ, నేపాల్ జట్లు కూడా తక్కువేం కాదు. ముఖ్యంగా దక్షిణాఫ్రికా లాంటి బలమైన జట్టు చేతిలో నేపాల్ ఒకే ఒక్క పరుగు తేడాతో ఓడి తన సత్తా ఏంటో చాటింది. మున్ముందు టోర్నీల్లో ఈ కూనలతో పెద్ద జట్లు జాగ్రత్తగా ఉండక తప్పదు అని ఈ టీ20 ప్రపంచకప్ ద్వారా నిరూపితమైంది.

**కివీస్ అనూహ్యంగా:** ప్రపంచకప్‌లో ఎంతో బలమైన రికార్డు ఉన్న కివీస్ స్థాయికి తగ్గ ప్రదర్శనే చేయలేదు. టోర్నీ ఏదైనా కనీసం నాకౌట్‌కు వెళ్లే న్యూజిలాండ్ ఈసారి ఆ స్థాయి ప్రదర్శనను కనబర్చలేదు. అఫ్గానిస్థాన్‌తో మ్యాచ్ ఇందుకు ఉదాహరణ. బలమైన బ్యాటింగ్ లైనప్ ఉండి కూడా బలహీనమైన అఫ్గాన్ చేతిలో కివీస్ 75 పరుగులకే ఆలౌటైంది. ఈ టోర్నీలోనే పెద్ద సంచలనం ఇదే. టోర్నీ తొలి మ్యాచ్‌లోనే తగిలిన ఈ దెబ్బ న్యూజిలాండ్‌ను కోలుకోనీయకుండా చేసింది. ఆ తర్వాత వెస్టిండీస్ చేతిలోనూ ఆ జట్టుకు పరాభవం తప్పలేదు.

గ్రూప్‌లు..

గ్రూప్-1 : ఇండియా, ఆస్ట్రేలియా, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్

గ్రూప్-బి : అమెరికా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్

# ఇంగ్లండ్ పాంచ్ పటాకా !

## ఫుట్‌బాల్ చరిత్రలో అరుదైన రికార్డు



**బెర్లిన్:** జర్మనీ వేదికగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక యూరో చాంపియన్‌షిప్‌లో మరో సంచలనం నమోదైంది. తొలి నాలుగు మ్యాచుల్లోనే 16 గోల్స్‌తో 48ఏళ్ల రికార్డు బద్ధలైన చోట.. హ్యారీ కేన్ సారథ్యంలోని ఇంగ్లండ్ చరిత్ర సృష్టించింది. వరుసగా ఐదు విజయాలతో టోర్నీలో కొత్త అధ్యాయం లిఖించింది. సోమవారం సెర్బియాతో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ 1-0తో జయకేతనం ఎగురవేసింది. దాంతో, 2020 నుంచి యూరో చాంపియన్‌షిప్ నాలుగు సీజన్లలో తొలి మ్యాచ్‌లో గెలుపొందిన జట్టుగా ఇంగ్లండ్ జట్టు రికార్డు నెలకొల్పింది. తద్వారా యూరో చాంపియన్‌షిప్ చరిత్రలోనే వరుసగా ఐదు విజయాలు సాధించిన తొలి జట్టుగా కొత్త చరిత్రను లిఖించింది. ఇంగ్లండ్ జట్టు 2020 ఎడిషన్‌లో చెక్ రిపబ్లిక్‌కు చెక్ పెట్టింది. ఆ తర్వాతి సీజన్లలో వరుసగా స్కాట్లాండ్, క్రొయేషియా, స్లొవేకియాలను చిత్తు చేసింది. తాజాగా ఎడిషన్‌లో ఇంగ్లండ్ బలమైన సెర్బియాను మట్టికరిపించి చరిత్రలోనే అరుదైన రికార్డు ఖాతాలో వేసుకుంది.




# అంకితకు ఒలింపిక్ బెర్త్

భారత మహిళా ఆర్చర్ అంకిత భకత్ పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. ఆదివారం రాత్రి జరిగిన 2024 ఒలింపిక్స్ ఆర్చరీ క్వాలిఫయర్స్ ఫైనల్లో అంకిత వ్యక్తిగత రికర్వ్ విభాగంలో ఒలింపిక్ బెర్త్ దక్కించుకుంది. ఒలింపిక్ బెర్త్ దక్కించుకొనే క్రమంలో అంకిత జాతీయ రికార్డును తిరగరాసింది. 9వ సీడ్‌గా బరిలోకి దిగిన అంకితకు తొలిరౌండ్‌లో బై లభించింది. రెండో రౌండ్‌లో 6-4తో, మూడో రౌండ్‌లో 7-3తో విజయాలు సాధించిన అంకిత.. నిర్ణయాత్మక ఒలింపిక్ బెర్త్ పోటీలో 6-0తో ఫిలిప్పీన్స్‌కు చెందిన గాబ్రియేల్ మోనికాను చిత్తుచేసి పారిస్ బెర్త్‌ను సాధించింది. ఇక 2వ సీడ్ దీపిక కుమారికి తొలి, రెండోరౌండ్‌లలో బై లభించగా.. మూడోరౌండ్‌లో 4-6తో అజర్‌బైజాన్‌కు చెందిన యైరగుల్ చేతిలో ఓటమిపాలై ఒలింపిక్స్‌కు అర్హత సాధించడంలో విఫలమైంది.

# సుమిత్ కెరీర్ బెస్ట్

## ఎటిపి ర్యాంకింగ్స్‌లో 71వ స్థానానికి చేరిక



భారత టెన్నిస్ యువకెరటం సుమిత్ నగాల్ కెరీర్‌లో అత్యుత్తమ ర్యాంక్‌కు ఎగబాకాడు. ఇటీవలే పెరూగియా ఎటిపి చాలెంజర్స్‌లో రన్నరప్‌గా నిలిచిన అతడు.. తాజా ర్యాంకింగ్స్‌లో 71వ స్థానానికి చేరాడు. ఇంతకుముందు పురుషుల సింగిల్స్‌లో 77వ ర్యాంక్‌తో రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది సంచలన విజయాలతో రాణిస్తున్న నాగల్.. పారిస్ ఒలింపిక్స్‌కు నేరుగా బెర్త్ దక్కించుకున్నాడు. దీంతో గత ఐదేళ్లలో ఈ ఘనత సాధించిన తొలి భారతీయుడిగా నగాల్ చరిత్ర సృష్టించాడు. నగాల్ కంటే ముందు ప్రజ్ఞేష్ గున్నేశ్వరన్ 2019లో వింబుల్డన్ టోర్నీకి నేరుగా అర్హత సాధించాడు. ఈ ఏడాది జరిగిన ఆస్ట్రేలియన్ ఓపెన్ మెయిన్ డ్రాకు అర్హత సాధించడమే కాకుండా రెండో రౌండ్‌కు దూసుకెళ్లి రికార్డులు నెలకొల్పాడు. ఫిబ్రవరిలో చెన్నై ఓపెన్ విజేతగా అవతరించిన నగాల్.. అనంతరం జర్మనీలో హీల్‌బ్రాన్ నెక్కర్‌కప్ ట్రోఫీని కైవసం చేసుకున్నాడు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్ CINEMA
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్య వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com